RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 50 | బుధవారం, మార్చి 20, 2024 | పేజీలు : 4

## అమిత్ షాతో రాజ్ థాకరే భేటీ

న్యూఢిల్లీ: మహారాష్ట్రలో ఎంఎన్ఎస్ తో భారతీయ జనతా పార్టీ పొత్తు ఖరారు కుదిరింది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తో రాజ్ ఠాక్రే భేటీ అయ్యారు. ఇరుపార్టీల మధ్య పొత్తు కుదిరితే ఎంఎన్ఎస్ కు ఒక స్థానం దక్కే అవకాశం ఉంది. ముంబయితో కొంతపట్టు ఉండటంతో బిజెపి రాజ్ ఠాక్రేతో పొత్తుకు సిద్ధమైంది.

ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపి వంటి పెద్ద పార్టీలు ఉన్నప్పటికీ, రాష్ట్రంలో కేవలం ఒకే ఒక్క ఎమ్మెల్యేను కలిగి ఉండి, పెద్దగా ప్రభావం చూపని ఎంఎన్ఎస్‌ను ఎన్‌డిఎలో బిజెపి ఎందుకు కోరుకుంటుందనే ప్రశ్నలను ఈ చర్య లేవనెత్తింది.

## తెలంగాణ గవర్నర్‌గా సిపి రాధాకృష్ణన్ అదనపు బాధ్యతలు



**హైదరాబాద్ మార్చి, 19 :** గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ ఆమోదించారు. తెలంగాణ గవర్నర్‌గా ఝూర?ండ్ గవర్నర్ సిపి రాధాకృష్ణన్‌కు అదనపు బాధ్యతలను కేంద్రం అప్పగించింది. మరికాసేపట్లో అధికారికంగా ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. పుదుచ్చేరి ఎల్‌జీగా కూడా రాధాకృష్ణన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.

## తమిళనాడులో పిఎంకెతో... బిజెపి పొత్తు

చెన్నై: రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం తమిళనాడులో పాట్టాళి మక్కళ్ కట్చి(పిఎంకె)తో బిజెపి పొత్తు మంగళవారం ఖరారైంది. సీట్ల సర్దుబాటు ఒప్పందంలో భాగంగా తమిళనాడులో 10 లోక్‌సభ స్థానాలను పిఎంకెకు బిజెపి కేటాయించింది. బిజెపి సారథ్యంలోని ఎన్‌డిఎలో చేరి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆకాంక్షను పిఎంకె వ్యక్తం చేసిన మరుసటి రోజే ఈ నిర్ణయం వెలువడడం గమనార్హం. దేశ ప్రయోజనాల కోసం, ప్రధాని మోడీ పాలన కొనసాగింపు కోసం ఎన్‌డిఎ శక్తులతో చేతులు కలపాలని తాము నిర్ణయించుకున్నట్లు పిఎంకె అధ్యక్షుడు అన్బుమణి రాందాస్ మంగళవారం నాడిక్కడ విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై అసంతృప్తితో ఉన్న తమిళనాడు ప్రజలు మార్పును కోరుకుంటున్నారని,



తమిళనాడులో తమ కూటమి భారీ విజయాన్ని అందుకుని ప్రధాని మోడీ మూడవ పర్యాయం బాధ్యతలు చేపట్టేందుకు మార్గాన్ని సుగమం చేయగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## సుప్రీంలో రిట్ పిటిషన్‌ను వెనక్కి తీసుకున్న కవిత



ఢిల్లీ: సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్‌ను ఎంఎల్‌సి కవిత వెనక్కి తీసుకున్నారు. ఇడి సమన్లు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్ ఉపసంహరించుకున్నారు. ఢిల్లీ మద్యం కేసులో ఇప్పటికే ఎంఎల్‌సి కవితను ఇడి అరెస్టు చేసిన నేపథ్యంలో రిట్ పిటిషన్‌పై విచారణ అవసరం లేకపోవడంతో వెనక్కి తీసుకున్నామని ఆమె తరుపు న్యాయ వాది విక్రమ్ చౌదరి పేర్కొన్నారు. పిటిషన్ ఉపసంహరణకు జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిత్తల్ బెంచ్ అనుమతించింది. చట్ట ప్రకారం ఉపశమనం పొందేందుకు తదుపరి చర్యలకు వెళ్తామని చౌదరి పేర్కొన్నారు. ఇడి సమన్లపై గతేడాది మార్చి 14న సుప్రీంకోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేసిన విషయం విధితమే.

## 14 స్థానాలు పక్కా అంటున్న కాంగ్రెస్



**హైదరాబాద్ మార్చి, 19 :** లోక్ సభ ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధమైంది. 14 సీట్లు గెలవడమే లక్ష్యంగా పావులు కదులుతున్న కాంగ్రెస్ గెలవడానికి కావాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటుంది. పక్కా వ్యూహంతో అసెంబ్లీ ఎన్నికల టార్గెట్ రీచ్ అయిన తెలంగాణ కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే స్ట్రాటజీ అమలు పరచాలని భావిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని కాంగ్రెస్ మొదలు పెట్టిందనే చెప్పాలి. ఫిబ్రవరి 2 న జరిగిన ఇంద్రవెల్లి బహిరంగ సభలో రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల శంఖారావం మోగించారు. ఇక ఆ తర్వాత జరిగిన కొస్గి సభలో పార్లమెంట్ ఎన్నికల టార్గెట్‌ను రేవంత్ రెడ్డి ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల విషయంలో అన్ని పార్టీల కంటే స్పీడ్‌గా హస్తం పార్టీ ఉంది. ఆశావహుల నుండి అప్లికేషన్లు స్వీకరించిన కాంగ్రెస్ వాటిని వడబోసే పనిలో ఉంది. అభ్యర్థుల ఎంపిక బాధ్యత పూర్తిగా రేవంత్ పై పెట్టిన అధిష్ఠానం గెలుపు గుర్రాలను సెలెక్ట్ చేయమని ఆదేశించింది. ఇప్పటికే మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థిని ప్రకటించిన రేవంత్ మరో 16 మందిని కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ ప్రకటించడానికి కసరత్తు చేస్తోంది. సీట్ల ఎంపికలో గెలుపు గుర్రాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకోవాలని రేవంత్ భావిస్తున్నారు. దానిలో భాగంగా బీసీలకు నాలుగు టికెట్లు ఇచ్చే ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నట్టు తెలుస్తోంది రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ నుండి పోటీ కోసం భారీ డిమాండ్ ఏర్పడింది. టికెట్ల కోసం అధిష్ఠానం చుట్టూ ఆశావాహులు చక్కర్లు కొడుతున్నట్లు తెలుస్తోంది. పక్క పార్టీల నేతలు సైతం హస్తం పార్టీ నుండి పోటీ చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. పలు పార్టీల కీలక నేతలు ఏఐసీసీ నేతలతో చర్చలు జరుపుతూ తాము ఆశించిన టికెట్ ఇస్తే కాంగ్రెస్ కండువా కప్పుకోవడానికి సిద్ధమని చెబుతున్నట్లు సమాచారం.

## శక్తి నాశనాన్ని కోరేవారు సర్వ నాశనమైపోతారు... మోడీ శాపాలు



సేలం: శక్తికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ప్రతిపక్ష ఇండియా కూటమి మొత్తానికి ఆపాదిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తమిళనాడులోని సేలంలో బిజెపి నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తూ కాంగ్రెస్‌తోపాటు దాని మిత్రపక్షమైన తమిళనాడులోని అధికార డిఎంకె హిందువులకు చెందిన శక్తిని నాశనం చేయాలని చూస్తున్నాయని, అయితే చివరకు ఆ పార్టీలే నాశనమవుతాయని మండిపడ్డారు. కాంగ్రెస్, డిఎంకె నాణానికి రెండు ముఖాలుగా ఆయన అభివర్ణించారు. ఆ రెండు పార్టీలదీ అవినీతి, వారసత్వ రాజకీయాల చరితని ఆయన ఆరోపించారు. రాహుల్ గాంధీ ఆదివారం ముంబైలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శక్తిపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. ఈ వ్యాఖ్యలకు ప్రధాని దీటుగా స్పందిస్తూ తన దృష్టిలో ప్రతి తల్లి, కుమార్తె శక్తి రూపాలని, వారి భద్రత కోసం ప్రాణత్యాగానికైనా తాను సిద్ధమని ప్రకటించారు. కాగా ఆదివారం తాను శక్తిపై చేసిన వ్యాఖ్యలపై రాహుల్ సోమవారం వివరణ ఇచ్చారు. తాను మతపరమైన శక్తి గురించి మట్లాడలేదని, అధర్మం, అవినీతి, అస్యతాలకు చెందిన శక్తి గురించి మట్లాడానని ఆయన తెలిపారు. కాగా.. సేలం సభలో మోడీ ప్రసంగిస్తూ ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఇతర పతాల గురించి ఎన్నడూ తప్పుగా మాట్లాడరని, కాని హిందూ మతాన్ని దూషించడానికి క్షణం కూడా ఆలస్యం చేయరని ఆరోపించారు. ఎన్నికల ప్రచారం మొదలైందని, ఇండియా కూటమి ముంబైలో నిర్వహించిన తన మొదటి సభలోనే తన దురుద్దేశాలను బయటపెట్టుకుందని మోడీ విమర్శించారు. మనం శక్తి అని పిలుపుచుకున్న విశ్వాసాన్ని నాశనం చేస్తామని ఇండియా కూటమి ప్రకటించిందని, హిందూత్వంలో శక్తి అంటే ఏమిటో తమిళనాడులోని ప్రతి ఒక్కరికి తెలుసునని ఆయన వ్యాఖ్యానించారు. తమిళనాడులో శక్తి అంటే కంచి కామాక్షి అమ్మవారు, మదుర మీనాక్షి అమ్మవార్లతోపాటు శక్తి పీఠం, సమయపురం మారియమ్మన్ వంటి స్త్రీ రూపంలో ఉన్న దేవతామూర్తులని అర్థమని ప్రధాని చెప్పారు.

## ప్రణీత్ రావు ఎవరో నాకు తెలియదు: ఎర్రబెల్లి



వరంగల్: ఎస్ఐబి మాజీ డిఎస్‌పి ప్రణీత్ రావు ఎవరో తనకు తెలియదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. మంగళవారం ఎర్రబెల్లి మీడియాతో మాట్లాడారు. తన పేరు చెప్పాలని ప్రణీత్ రావు మీద పోలీసులు, ప్రభుత్వం ఒత్తిడి తీసుకొస్తుందని ఆరోపణలు చేశారు. తనకు ఫోన్ ట్యాపింగ్ తెలియదని, వార్ రూమ్ కూడా తెలియదని ఫోన్ ట్యాపింగ్ ఎపిసోడ్‌తో తనకు సంబంధం లేదని స్పష్టం చేశారు. తన రాజకీయ జీవితంలో ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశానని, తనకు పార్టీ మారే ఉద్దేశం లేదని ఎర్రబెల్లి స్పష్టం చేశారు. బిజినెస్, ల్యాండ్ దందాలు, తప్పుడు పనులు చేసేవారే పార్టీలు మారుతున్నారని ధ్వజమెత్తారు.


## గుజరాత్ బిజెపి ఎమ్ఎల్ఎ కేతన్ ఇనామ్‌దార్ రాజీనామా

గాంధీనగర్: గుజరాత్ లోని వడోదర్ జిల్లా సావ్లి నియోజకవర్గ బీజేపీ ఎమ్ఎల్ఎ కేతన్ ఇనామ్‌దార్ తన ఎమ్ఎల్ఎ పదవికి రాజీనామా చేశారు. అయితే తాను పార్టీ లోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. నియోజకవర్గం లోని సీనియర్ అధికారులు తనను పట్టించుకోవడం లేదని, పదవి కంటే ఆత్మగౌరవమే ముఖ్యమని, అందుకే రాజీనామా చేసినట్టు చెప్పారు. తన రాజీనామా లేఖను స్పీకర్ శంకర్ చౌదరికి సమర్పించారు.

పార్లమెంట్ ఎన్నికల్లో వడోదర్ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి రంజన్ భట్ విజయం కోసం పనిచేస్తానని కేతన్ ఇనామ్‌దార్ తెలిపారు. కేతన్ ఇనామ్‌దార్ సావ్లీ నుంచి మూడు సార్లు ఎమ్ఎల్ఎగా ఎన్నికయ్యారు. 2020లో ఒకసారి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. అయితే ఆ రాజీనామాను స్పీకర్ ఆమోదించలేదు.



## పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరికలు



అమరావతి: పిఠాపురం నియోజకవర్గం నుంచి జనసేనలో భారీగా చేరికలు జరిగాయి. పవన్ కళ్యాణ్ సమక్షంలో పలువురు నాయకులు జనసేనలో చేరారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. పిఠాపురంలో కులాల ఐక్యత మొదలైందని చెప్పారు. తన గెలుపుకోసమే పిఠాపురం నుంచి పోటీ చేయట్లేదని పవన్ తెలిపారు. గాజువాక, భీమవరంతో పాటు పిఠాపురం కూడా తనకు ముఖ్యమే అన్నారు. పిఠాపురం నుంచి పోటీ చేయాలని ఎక్కువ మంది కోరారన్నారు. తనను అసెంబ్లీకి పంపిస్తామని చాలామంది హామీ ఇచ్చారని వెల్లడించారు. ఇక నుంచి పిఠాపురాన్ని తన స్వస్థలం చేసుకుంటానని పవన్ పేర్కొన్నారు. పిఠాపురం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. 2019లో పిఠాపురం నుంచి పోటీ చేయమంటే ఆలోచించా. పిఠాపురాన్ని ఒక నియోజకవర్గంగా చూడలేదు. పిఠాపురం చాలా ప్రత్యేకమైన నియోజకవర్గం అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## 'ఎన్‌సిపి-శరచ్చంద్ర పవార్' పేరుతో పోటీకి సుప్రీం అనుమతి




న్యూఢిల్లీ: రానున్న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శరద్‌పవార్ వర్గానికి "నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శరచ్చంద్ర పవార్" అనే పేరుతో పోటీ చేయవచ్చని సుప్రీం కోర్టు మంగళవారం అనుమతి ఇచ్చింది. దీంతోపాటు 'మనిషి ఊదుతున్న తుర్రా' చిహ్నాన్ని శరద్‌పవార్ వర్గం వాడుకోవచ్చని అనుమతించింది. ఈ చిహ్నాన్ని శరద్ పవార్ వర్గానికి చెందిన చిహ్నంగా రిజర్వు చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఆ గుర్తును ఏ ఇతర పార్టీకి లేదా అభ్యర్థికి కేటాయించరాదని స్పష్టం చేసింది. ఇదే సమయంలో ఎన్‌సిపి వ్యవస్థాపకుడు శరద్ పవార్ పేరును కానీ, ఫోటోలను కానీ, ఎన్నికల ప్రచారంలో ఉపయోగించకుండా అజిత్ పవార్ వర్గాన్ని కట్టడి చేసింది. అలాగే గడియారం గుర్తుకు సంబంధించిన వివాదాస్పద అంశాన్ని ప్రస్తావిస్తూ ఈ గుర్తు కోర్టు పరిశీలనలో ఉందని పబ్లిక్ నోటీస్ జారీ చేయాలని అజిత్ పవార్ వర్గానికి కోర్టు చెప్పింది. ఇంగ్లీష్, హిందీ, మరాఠీ భాషల్లో ఈనోటీసులు ఇవ్వాలని, కొన్ని ప్రచార ప్రకటనల్లో కూడా ఈ అంశాన్ని ప్రస్తావించాలని సూచించింది. అంతకు ముందు అజిత్ పవార్ వర్గాన్ని నిజమైన ఎన్‌సిపీ గా ప్రకటిస్తూ ఎన్నికల కమిషన్ నిర్ణయంపై స్టే ఇచ్చేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. ఎలెక్షన్ కమిషన్ నిర్ణయంపై శరద్‌పవార్ వర్గం దాఖలు చేసిన వ్యాజ్యంపై నాలుగు వారాల్లో తమ స్పందన తెలియజేయాలని అజిత్ పవార్ వర్గానికి కోర్టు ఆదేశించింది.

## మరో ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీ నుంచి కేటీఆర్‌కు ఆహ్వానం



**హైదరాబాద్ మార్చి, 19 :** అమెరికా నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్‌కు హాజరుకావాలని కేటీఆర్‌కు ఆహ్వానం అందింది. ఇల్లినాయ్‌లో ఏప్రిల్ 13న జరగబోతున్న సదస్సులో 'భారత పారిశ్రామిక రంగంలో నెలకొన్న అవకాశాలు, సవాళ్లు' అంశంపై చర్చ జరుగనున్నది. ఈ అంశంపై ప్రసంగించాలని కేటీఆర్‌కు ఆహ్వానించింది. రాష్ట్ర ప్రభుత్వంలో ఐటీ, పారిశ్రామికశాఖ మంత్రిగా పనిచేసిన సందర్భంగా పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించడానికి, పెట్టుబడులను ఆకర్షించడానికి రూపకల్పన చేసిన పాలసీలు, అవి సాధించిన విజయాలను సదస్సులో వివరించి స్ఫూర్తి నింపాలని కేటీఆర్‌ను కోరారు. ఈ మేరకు యూనివర్సిటీలోని కెల్లాగ్ స్కూల్ ఆఫ్ మేనేజ్ మెంట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ డైరెక్టర్ శ్వేత మేడపాటి లేఖలో కోరారు. అమెరికాలోని ఇవాన్‌స్టన్‌లో 1908లో నెలకొల్పిన ఈ బిజినెస్ స్కూల్ ప్రపంచవ్యాప్తంగా బెస్ట్ బిజినెస్ ర్యాంకింగ్ లో రెండో స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌లోని పారిశ్రామిక రంగంలో కొత్త అవకాశాలు ఎలా ఉండబోతున్నాయి.

## రామ్‌దేవ్ బాబాకు.... సుప్రీం కోర్టు సమన్లు



న్యూఢిల్లీ: తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసులో ధిక్కార పిటిషన్‌పై సమాధానం ఇవ్వక పోవడంతో పతంజలి ఆయుర్వేద సంస్థ వ్యవస్థాపకులైన యోగా గురువు రామ్‌దేవ్ బాబాకు సుప్రీం కోర్టు మంగళవారం సమన్లు జారీ చేసింది. ఆయనతోపాటు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆచార్య బాలకృష్ణ కోర్టు ఎదుట హాజరు కావాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఆధునిక వైద్య విధానాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ పతంజలి ఆయుర్వేద సంస్థపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గత ఏడాది నవంబర్‌లో ఆ సంస్థను మందలించింది. తమ ఉత్పత్తులు వివిధ రకాల వ్యాధులను నయం చేస్తాయంటూ అసత్య, తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇవ్వవద్దని సూచించింది.

## సంపాదకీయం

# పురావస్తు ప్రయాణంలో మన రామకథే వేరు...!

ప్రతి దేశానికి విషమ పరీక్షలు ఉంటాయి. సుదీర్ఘ చరిత్ర కలిగిన భారత్‌కు అవి ఇంకా ఎక్కువ. చరిత్ర గతిని మార్చిన ఘటనలు ఎప్పుడు జరిగాయి? రాజ్య వ్యవస్థ ఎప్పుడు ప్రారంభమైంది? ఏ మతం ఎప్పుడు ఉనికిలోకి వచ్చింది? మత గ్రంథాల సంకలనం ఎప్పుడు జరిగింది? కులం ఎప్పుడు మొదలైంది? దేవాలయాలకు బీజం ఏ శతాబ్దిలో పడింది? వ్యవసాయం ఎప్పుడు ఆరంభమైంది? వేదకాలం నాటి ప్రముఖ దేవుళ్ల ప్రాభవం ఎప్పుడు కొడిగట్టింది? యజ్ఞయాగాదుల ప్రాధాన్యం ఎప్పుడు పోయింది? విగ్రహారాధన ఎప్పుడు మొదలైంది? కర్మ సిద్ధాంతానికి పునాదులు ఎప్పుడు పడ్డాయి? ఇలాంటి ప్రశ్నలన్నీ కాల నిర్ణయాన్ని కోరతాయి. అంటే.. ఏది ఎప్పుడు మొదలైందో.. ఆధునిక సామాజిక శాస్త్రాల ఆసరాతో నిర్ణయించటం అన్నమాట. అది సహేతుకంగా, చారిత్రక దృష్టితో జరిగితే తర్వాతి పరిణామాలు కాస్త తేలికగా అర్థం అవుతాయి. మన చరిత్రలో కాల నిర్ణయమే ఒక విషమపరీక్ష. కీలక సంఘటనలను సంవత్సరాల వారీగా నమోదు చేయటం చాలా అరుదు. హర్షచరిత్ర ఆధారంగా అతని రాజ్య సరిహద్దులను తెలుసుకోలేం. పాలనా సంగతులను కచ్చితంగా పసిగట్టలేం. కావ్య రచనలు చేసిన రాజులు కూడా లౌకిక రచనలకు ప్రాధాన్యం ఇవ్వలేదు. కొన్నేళ్లనాటి సంప్రదాయాలను వేలయేళ్ల నాటివిగా భావించటం మనకు అలవాటు. కొబ్బరికాయ లేని పూజలను ఊహించలేం. కాని అదెప్పుడు మనదేశంలోకి వచ్చిందో ఏ గ్రంథంలోనూ నిర్దిష్టంగా ఉండదు. మలేసియా నుంచి 2000 ఏళ్లనాడు ఇక్కడకు వచ్చిందనే అంచనాలు ఉన్నాయి. ఎక్కడ నుంచో వచ్చిన కొబ్బరికాయకు పూజా కార్యక్రమాల్లో అంత ప్రాధాన్యత ఎందుకు వచ్చిందన్న ప్రశ్నకు జవాబులు వెతకటానికి చారిత్రక దృక్పథం ఉండాలి. అన్నిటికీ మనమే మూలకర్తలమనే దుర్భ్రమను వదులుకునే విశాలత కావాలి. మన గురించి మనకు సమగ్రంగా అర్థం కావాలన్నా, మన సంప్రదాయాల పుట్టుపూర్వోత్తరాలు తెలియాలన్నా కాలనిర్ణయమే కీలకం. ఇప్పుడది కూడా రాజకీయాల్లో పావుగా మారిపోతోంది. హిందూ 'స్వర్ణయుగం'లో కాలనిర్ణయం చేయాల్సిన సంగతులే లేవనే వాతావరణం నెలకొంటోంది. పురావస్తుశాస్త్ర తవ్వకాల ఆధారంగా జరిగే కాలనిర్ణయాన్ని మసీదులకు, దర్గాలకు మాత్రమే పరిమితం చేసి, అక్కడ ఒకనాడు ఆలయాలు ఉండేవో లేవో తేల్చితే సరిపోతుందన్న వాదనలు బలపడుతున్నాయి. కోర్టుల్లో పిటిషన్లూ అందుకోసమే పడుతున్నాయి. పురావస్తు తవ్వకాలతో అనేక దేశాల చరిత్రలు సమగ్రంగా తెలిశాయి. మహాకావ్యాల్లో వర్ణించిన సంఘటనల నిజానిజాలు వెల్లడయ్యాయి. మతగ్రంథాల్లో పేర్కొన్న ప్రళయాలపై కొత్త వెలుగులు ప్రసరించాయి. బైబిల్‌లో పేర్కొన్న ఘటనల ఆధారంగా ఆయా ప్రాంతాల్లో తవ్వకాలను చేపట్టి వాటిల్లో వాస్తవికత ఎంతో తెలుసుకోటానికి ప్రయత్నాలు జరిగాయి. మన దేశంలో అలాంటి ప్రయత్నాలు జరగలేదా? అంటే కొన్ని జరిగాయని చెప్పుకోవచ్చు. రామాయణ సంఘటనల గురించి జరిగిన ప్రయత్నం అందులో ఒకటి. 50 ఏళ్ల క్రితం ఆ దిశగా కృషిచేసిన వారిలో హెచ్.డి.సంకాలియా ఒకరు. పురావస్తు పరిశోధనల్లో సంకాలియాది అగ్రస్థానమనే చెప్పాలి. ఆయన రచనలు చదవకుండా భారత పురావస్తు విజ్ఞానం గురించి ఓనమాలు తెలుసుకోలేం. 1972లో 'రామాయణ ఎ మిత్ ఆర్ రియాలిటీ' అన్న చిన్న పుస్తకాన్ని తీసుకువచ్చారు. అ తర్వాత మరో పదేళ్లకు పరిశోధనను విస్తరించి 'ద రామాయణ ఇన్ హిస్టారికల్ పర్స్‌పెక్టివ్' మరో గ్రంథాన్ని ప్రచురించారు. మహా కావ్యాన్ని సృష్టించిన మహాకవి సైతం తననాటి కాలప్రభావం నుంచి తప్పించుకుని అన్నీ వర్ణనలూ చేయలేరన్న భావనతో రామాయణాన్ని సంకాలియా విశ్లేషించారు. దేశంలో నలుమూలల నుంచి సేకరించిన రామాయణ ప్రతులను (సంస్కృత, ప్రాంతీయ భాషల్లోనివి) పరిశీలించి, సరిపోల్చి బరోడాలో పండితులు మౌలికప్రతిని (క్రిటికల్ ఎడిషన్) రూపొందించారు. దానితో పాటు ఇతర భాషల్లోని రామాయణాలను సంకాలియా అధ్యయనం చేశారు. పురావస్తు శాస్త్ర ఆధారాలతో రామాయణంలోని సంఘటనల వాస్తవికతను అంచనా వేశారు. రామాయణ గాథలు ఎప్పటి నుంచో ఉన్నాయి. కానీ 1020 కంటే ముందునాటి రామాయణ ప్రాచీన ప్రతి ఏదీ దొరకలేదు. ఆ ప్రతి ప్రకారం చూస్తే రామాయణంలోని ప్రధాన వర్ణనలన్నీ క్రీ.శ. 500ల నాటికి నిశ్చిత రూపాన్ని సంతరించుకున్నాయి. ఆ తర్వాత కూడా చాలా విషయాలు రామాయణంలో చేరాయి. 'ద రామాయణ ట్రెడిషన్ ఇన్ ఏషియా' అన్న పుస్తకంలో ఈ విశేషాలన్నీ దొరకుతాయి. సంస్కృతంలో లేని ఎన్నో ఉపకథలు తెలుగు రామాయణాల్లో చేరాయి. రాముడి పుట్టిన రోజును కూడా కొన్ని భిన్నంగా పేర్కొన్నాయి. సంకాలియా పరిశీలనలు చాలా ఉన్నా వాటిల్లో కొన్నిటిని మాత్రమే చెప్పుకోగలం. అవేంటో చూద్దాం.. రామాయణంలో అయోధ్య, కిష్కింధ, లంకా నగరాల గురించి వర్ణనలు వివరంగా ఉన్నాయి. త్రికూట పర్వతం మీద లంక ఉంది. అది సాగరంలో ఉన్నట్టు వర్ణించారు. లంక చుట్టూ రక్షణ ప్రాకారం, కందకాలు ఉన్నాయి. లోపల తోరణ ద్వారాలూ ఉన్నాయి.

# పదవ తరగతి పరీక్షల్లో పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలి

**- అలియాబాద్ గ్రామంలోని పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ గౌతమ్**



**శామీర్ పేట, (గరుడ వార్త):** పదవ తరగతి పరీక్షల్లో ఎటువంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గౌతం పరీక్షా కేంద్రంలోని అధికారులను ఆదేశించారు. మంగళవారం శామీర్ పేట మండలం అలియాబాద్ గ్రామంలోనున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్ష కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సహితం కలెక్టర్ పరిశీలించి, విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన ఓఆర్ఎస్ ప్యాకెట్లను, అత్యవసరం మందులను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని సంబంధిత వైద్య సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన పరీక్ష పత్రాలను, విద్యార్థులు రాసిన జవాబు పత్రాలను పోలీస్ ఎస్కార్ట్ తో రవాణా చేస్తూ తగిన జాగ్రత్తలు పాటించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులను తనిఖీ చేసిన అనంతరమే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రంలోకి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించకూడదని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రం వద్ద సంబంధిత భద్రత సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉంటూ లోటుపాట్లు తలెత్తకుండా చర్యలను చేపట్టాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులు రాస్తున్న పరీక్ష సరళిని ఆయన పరిశీలించారు. జిల్లాస్థాయిలో 46, 766 మంది రెగ్యులర్ విద్యార్థులకు గాను 46, 643 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై రాస్తున్నారని తెలిపారు. వీరిలో 17 మంది ప్రైవేట్ విద్యార్థులకు గాను 7 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. జిల్లాలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో ఎక్కడ కూడా మాస్కాఫింగ్ జరిగే ఆస్కారం లేకుండా జాగ్రత్తలు వహించాలని అధికారులను ఆదేశించారు. పర్యవేక్షణలో జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి, మండల విద్యాధికారి వసంతకుమారి, పరీక్షా కేంద్రం అధికారులు తదితరులు జిల్లా కలెక్టర్ తో పాటు పాల్గొన్నారు.

# గుడికి వెళ్తే బిజెపిలో చేరినట్లా?: మాజీ మంత్రి




హైదరాబాద్ : బిఆర్ఎస్ బహుజనుల పార్టీ గనుకే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రలోభాలకు లొంగకుండా, భారత రాష్ట్ర సమితిలోకి చేరారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తాను బిజెపిలోకి చేరుతున్నట్లు ప్రచారం చేస్తున్నారని, అదంతా అవాస్తవమన్నారు. గుడికి వెళ్తే బిజెపిలో చేరినట్లా అని ప్రశ్నించారు. తానేంటో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు తెలుసని పేర్కొన్నారు. కొందరు కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ప్రచారం చేస్తే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.

బిఆర్ఎస్‌లో బహుజన నాయకత్వం బలంగా ఉందని, బిఆర్ఎస్ బహుజన నాయకులను కాంగ్రెస్ పార్టీ లోబరుచుకునే ప్రయత్నం చేస్తోందని వారు ఆరోపించారు. ప్రలోభాలు పెట్టినప్పటికీ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ లొంగలేదని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ బహుజనుల కోసం పోరాడుతుందనే ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బిఆర్ఎస్‌లో చేరారని పేర్కొన్నారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీలోకి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ఆయన స్వాగతం పలికారు. బిఆర్ఎస్ పార్టీలా దేశంలో బహుజనుల కోసం పోరాడిన పార్టీ ఉన్నదా..? అని ఆయన ప్రశ్నించారు. అంబేద్కర్ సిద్ధాంతాలను తూచ తప్పకుండా అమలు చేస్తున్న పార్టీ బిఆర్ఎస్ పార్టేనని పేర్కొన్నారు.

**పార్టీని వీడి వెళ్లిన వారిని తిరిగి రానిచ్చేది లేదు**

అధికారంలో ఉన్నప్పుడు లాభపడి, స్వార్థం కోసం ఇప్పుడు కొందరు పార్టీని వీడుతున్నారని, పార్టీని వీడి వెళ్లిన వారిని తిరిగి రానిచ్చేదిలేదని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. బహుజనులను అంతం చేయాలని కొన్ని పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. మూడు నెలలుగా బహుజన నాయకులపై దాడులు జరుగుతున్నాయని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా వారిని అవమానిస్తున్నారని పేర్కొన్నారు. అన్ని కులాలను ఆదుకునేది కెసిఆర్ ఒక్కరే అని ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. ఉద్యమాన్ని నమ్ముకొని, పార్టీని నమ్ముకొని ముందడుగు వేశామని తెలిపారు. ఆ రోజుల్లో బెదిరించినా భయపడకుండా పోరాటాలు చేశామని గుర్తు చేశారు. ఎంతోమంది తెలంగాణ ఉద్యమాన్ని నాయకత్వాన్ని అణచివేయాలని చూశారన్నారు. తెలంగాణ గడ్డపై ఎన్నో ఉద్యమాలు పుట్టాయని.. రాబోయే రోజుల్లో బహుజన ఉద్యమం కూడా పుట్టబోతుందని తెలిపారు. బహుజనులకు అండగా ఉండే పార్టీ బిఆర్ఎస్ అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కుట్రలు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయని అన్నారు. కొందరు పార్టీ నుంచి లాభం పొంది ఇతర పార్టీల్లోకి వెళ్తున్నారని మండిపడ్డారు. కెసిఆర్‌ను టార్గెట్ చేయడంలో భాగంగానే కవితను అరెస్టు చేశారని అన్నారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని ప్రతి పక్షాలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, కచ్చితంగా మరోసారి పెద్ద పోరాటం మొదలవుతుందన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపం తెలుస్తోందన్నారు. రాబోయే ఐదేళ్ల తర్వాత మళ్లీ అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్సే అని ఆయన స్పష్టం చేశారు.

# నేను ఏ పార్టీలో చేరడంలేదు: శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రలోభాలకు గురి చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లొంగలేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. మూడు నెలలుగా బహుజన నాయకులపై దాడులు జరుగుతున్నాయని, అన్ని కులాలను ఆదుకునేది మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక్కరేనని, ఎంఎల్‌సి కవిత అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కెసిఆర్ టార్గెట్‌గానే ఇవన్నీ జరుగుతున్నాయని, బ్యాంక్‌లకు లక్షల కోట్లు ఎగ్గొట్టి విదేశాలకు పారి పోయినవారిని ఏం చేయలేదని, అధికారంలో ఉన్నామని భయభ్రాంతులకు గురిచేసి పార్టీలో చేర్చుకుంటామంటే కుదురదని హెచ్చరించారు. అసమానతలు, అణిచివేత ఉన్నందునే నక్సల్‌బరి, తెలంగాణ ఉద్యమం పుట్టుకొచ్చిందని తెలిపారు. ఈ గడ్డపై రాబోయే రోజుల్లో బహుజన ఉద్యమం కూడా పుట్టడం ఖాయమని స్పష్టం చేశారు. అయోధ్యకు పోయినంత మాత్రాన బిజెపిలో చేరుతానా? అని ప్రశ్నించారు. తాను ఏ పార్టీలో చేరడం లేదని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.

# అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్: వైఎస్ఆర్‌సిపి రాక్షస జాతికి చెందిన పార్టీ అని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంఎల్ఎ కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ఓటమి భయంతోనే వైసిపి మూకలు నరమేధం సాగిస్తున్నాయని, టిడిపి నాయకులపై దాడులు చేసిన వారిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. గిద్దలూరు నియోజకవర్గం గడికోటలో టిడిపే మూలయ్య హత్యను ఖండిస్తున్నామన్నారు. చిలకలూరిపేట సభకు భారీగా ప్రజలను తరలించాడనే అక్కసుతో మూలయ్యను గొడ్డలితో నరికి చంపారని దుయ్యబట్టారు. మూలయ్య కుటుంబానికి టిడిపి అన్ని విధాలుగా ఆదుకుటుందని అచ్చెన్నాయుడు వివరణ ఇచ్చారు. సొంత బాబాయ్‌ని గొడ్డలితో నరికి చంపిన నాయకులను వైసిపి కార్యకర్తలు ఆదర్శంగా తీసుకున్నారని మండిపడ్డారు. వైసిపికి ఫ్యాన్ గుర్తు రద్దు చేసి గొడ్డలి గుర్తును ఆ పార్టీకి కేటాయించాలని ఎన్నికల సంఘాన్ని ఆయన కోరారు.

# శామీర్ పేటలో కొలువైన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారు ఆలయంలో ఘనంగా అన్నదానం





**శామీర్ పేట, (గరుడ వార్త ) :** శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లో కొలువైన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. శామీర్ పేటకు చెందిన ఇలా సాగరం రమేష్– అరుణ దంపతులు , వారి కుటుంబ సభ్యులు ప్రణయ్, సోనీ, విజయవాడకు చెందిన పెనుమాల నిర్మల కుమారి– మారుతి దంపతులు, అలాగే సాయి పోషిత, కృష్ణ పూజ, ప్రవీణ్ మాధవ్, శామీర్ పేటకు చెందిన యాప్కి శ్రీనివాస్ గౌడ్– విజయలక్ష్మి దంపతులు, యాప్కి శోభన్ గౌడ్– వసంతా దంపతులు వారి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. వివిధ గ్రామాల భక్తులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# వరి సాగు పై రైతులకు మరింత అవగాహన



**శామీర్ పేట, (గరుడ వార్త) :** ముడుచింతలపల్లి రైతువేదిక లో మంగళవారం రైతులకి వరి సాగు పద్ధతులు పై అవగాహన కల్పించారు. రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి మాధవి లత వరి సాగులో రైతులు తీసుకోవలసిన తగు జాగ్రత్తలు, వర్మి కంపోస్ట్ లాభాలు, మట్టి పరీక్షలు లాభాలు, వాటి ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం గురించి రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా మట్టి నమూనాలను పరీక్షించి వాటి ఫలితాల ప్రకారం పంటలు వేసుకోవాలని సూచించారు. మట్టి నమూనాలను పరీక్షించి తగు పంటలు వేసుకుంటే అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు. అనంతరం గ్రామం లో ని సదాశివ రెడ్డి వరి పొలాలు సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. పొలంలో జింకు లోపం కనిపిస్తుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఏఈఓ సుధీర్ కుమార్, ఏడిఏ వెంకట్రామ్ రెడ్డి, ఎంఏఓ కృష్ణవేణి, రైతులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కరిస్తూ ప్రగతి పథంలో ముందుకు సాగేందుకు బాధ్యతగా కృషి చేస్తా : మున్సిపల్ కమిషనర్



**శామీర్ పేట, మార్చి 19 (గరుడ వార్త) :** మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కరిస్తూ ప్రగతి పథంలో ముందుకు సాగేందుకు బాధ్యతగా తనవంతు కృషి చేస్తానని కమిషనర్ వెంకట గోపాల్ అన్నారు. మంగళవారం తూముకుంట మున్సిపల్ పోతాయిపల్లిలోని 15వ వార్డుల్లో కౌన్సిలర్ హరిబాబు గౌడ్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఆ వార్డులో నెలకొన్న సమస్యలపై నేరుగా ప్రజలతో మాట్లాడి ఏ సమస్యలు ఎదుర్కొంటున్నారో తెలుసుకున్నారు. వార్డులో సమస్యలను పరిష్కారం చేసేవారు లేక ఏళ్ల తరబడి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆ వార్డు ప్రజలు కమిషనర్ కు వివరించారు. ప్రజలు తెలిపిన సమస్యలపై మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# సిఎఎ అమలుపై స్టేకు సుప్రీం నిరాకరణ




న్యూఢిల్లీ: పౌరసత్వ సవరణ చట్టం(సిఎఎ) అమలుపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు మంగళవారం నిరాకరించింది. సిఎఎ అమలుకు సంబంధించిన నిబంధనలను గత వారం కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ దాఖలైన 237 పిటిషన్లపై 3 వారాలలో(ఏప్రికల్ 8వ తేదీలోగా) సమాధానం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆ రోజు లోపల ప్రభుత్వం ఎవరికైనా పౌరసత్వం ఇచ్చిన పక్షంలో పిటిషనర్లు తమ వద్దకు మళ్లీ రావచ్చని కూడా సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఏ ఒక్కరి పౌరసత్వాన్ని ప్రభుత్వం తొలగించబోదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. సిఎఎ నిబంధనల అమలుపై స్టే కోరుతూ దాఖలైన దాదాపు 237 పిటిషన్లకు సవివరంగా కౌంటర్ దాఖలు చేయడానికి తమకు 4 వారాల సమయం కావాలని ఆయన కేంద్ర ప్రబుత్వం తరఫున కోర్టును కోరారు. పౌరసత్వ సవరణ చట్టం, 2019 రాజ్యాంగ చట్టబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై తుది తీర్పు వెలువడేవరకు దీని నిబంధనల అమలుపై స్టే ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను చీఫ్ జస్టిస్ డివై చంద్రూడ్ సారథంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం మంగళవారం విచారణకు చేపట్టింది. సిజెఐతోపాటు జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా ఉన్నారు. ఈ పిటిషన్లకు సమాధానం ఇవ్వడానికి తమకు కొంత వ్యవధి కావాలని మెహతా కోరగా మూడు వారాల వ్యవధి ఇచ్చిన సిజెఐ ఏప్రిల్ 9వ తేదీన దీనిపై తదుపరి విచారణ చేపడతామని తెలిపారు. పార్లమెంట్ ఆమోదించిన దాదాపు నాలుగేళ్ల తర్వాత వివాదాస్పద సిఎఎ నిబంధనలను అమలు చేస్తూ మార్చి 15న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది. దీన్ని సవాలు చేస్తూ 200కి పైగా పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. కాగా..గత వారం సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టులో కేరళకు చెందిన ఇండియన్ యునియన్ ముస్లిం లీగ్(ఐయుఎంఎల్) దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రస్తావిస్తూ లోక్‌సభ ఎన్నికలు వస్తున్న వేళ్ల వివాదాస్పద సిఎఎ నిబంధనలు అమలు చేయడాన్ని ప్రశ్నిస్తున్నామని తెలిపారు. మత ప్రాతిపదికన ముస్లింల పట్ల సిఎఎ వివక్ష చూపుతోందని పిటిషనర్లు వాదిస్తున్నారు. ఇది రాజ్యాంగంలోని 14వ అధికరణ అయిన సమానత్వ హక్కును ఉల్లంఘిస్తోందని వారు తెలిపారు. ఐయుఎంఎల్‌తోపాటు టిఎంసి నాయకురాలు మహువా మొయిత్ర, మాజీ కేంద్ర మంత్రి జైరాం రమేష్, ఎఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, అస్సాం కాంగ్రెస్ నాయకుడు దేబబ్రత సైకియా, ఎన్‌జిఓలు రిహాల్ మంచ్, సిటిజన్స్ అగెనెస్ట్ హేట్, అస్సాం న్యాయవాదుల సంఘం, కొందరు న్యాయ విద్యార్థులు తదితరులు సిఎఎను సవాలు చేస్తూ పిటిషన్లు దాఖలు చేశారు.

# కేంద్ర మంత్రి పశుపతి పారస్ రాజీనామా



న్యూఢిల్లీ: కేంద్ర మంత్రి పశుపతి పారస్ మంగళవారం తన పదవికి రాజీనామా చేయడంతోపాటు బిజెపి సారథ్యంలోని ఎన్డిఎ నుంచి తన రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ(ఆర్ఎల్‌జెపి)ని ఉపసంహరించుకున్నారు. తన అన్న రాంవిలాస్ పాశ్వాన్ కుమారుడైన చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన లోక్ జనశక్తి పార్టీ(ఎల్‌జెపి)తో బీహార్‌లో బిజెపి లోక్‌సభ ఎన్నికల కోసం సీట్ల పొత్తు కుదుర్చుకున్న దరిమిలా ఈ పరిణామం చోటుచేసుకుంది. పారస్ పార్టీని పూర్తిగా విస్మరించిన బిజెపి చిరాగ్ పాశ్వాన్ పార్టీతో సీట్ల పొత్తు పెట్టుకుంది. చిరాగ్ పాశ్వాన్ ఎల్‌జెపికి ఐదు సీట్లను బిజెపి కేటాయించింది. అందులో 2019 లోక్‌సభ ఎన్నికల్లో పారస్ గెలుపొందిన హాజీపూర్ కూడా ఉంది. ప్రధాని మోడీకి ధన్యవాదాలని, తనకు, తన పార్టీకిఎన్‌డిఎలో తీరని అన్యాయం జరిగిందని, అందుకే తాను కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నానని పారస్ తెలిపారు. అయితే తన భవిష్యత్ కార్యాచరణ గురించి ఆయన వెల్లడించలేదు. రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్–ఆర్‌జెడి కూటమిలో చేరతారా లేక జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో చేరతారా అన్న విషయం తెలియాల్సి ఉంది. అయితే హాజీపూర్ స్థానం నుంచి తాను పోటీ చేసానని ఆయన స్పష్టం చేశారు. 2019 లోక్‌సభ ఎన్నికలలో అవిభక్త లోక్ జనశక్తి పార్టీ తరఫున హాజీపూర్ నుంచి పోటీ చేసి పారస్ గెలుపొందారు. ఆ స్థానంలో ఆయన సోదరుడు, 2020 అక్టోబర్‌లో మరణించిన రాం విలాస్ పాశ్వాన్ 8 సార్లు గెలుపొందారు. ఈ స్థానంలో బిజెపి ఇప్పటివరకు గెలుపొందక పోవడం విశేషం. బీహార్‌లో పాశ్వాన్లకు 6 శాతం ఓటు బ్యాంకు ఉంది. తన తండ్రికి రాజకీయ వారసుడిగా తమ సామాజిక వర్గం ఓట్లపై తనకు పూర్తి స్థాయి పట్టు ఉందని చెబుతున్న చిరాగ్ పాశ్వాన్‌తోనే బీహార్‌లో ఎన్నికల్లో వెళ్లాలని బిజెపి నిర్ణయించుకుంది.

# బెంగళూరు 'జల' పాఠాలు




కొన్ని సంవత్సరాల క్రితం మేము (సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్) ప్రచురించిన 'ఎక్స్‌క్రీటా మేటర్స్ ఇన్ బెంగళూరు' అనే నివేదిక విడుదల సందర్భంగా ఆ మహానగర నీటి సరఫరా, వ్యర్థ పదార్థాల నిర్వహణకు బాధ్యులైన ఉన్నతాధికారులతో సంబంధిత అంశాలపై చురుగ్గా చర్చించాను. ముఖ్యంగా ఆ నగరంలో నీటి సరఫరా నిర్వహణ విషయమై మా మధ్య తీవ్ర వాద ప్రతివాదాలు జరిగాయి. మా పరిశోధనలో బెంగళూరు నగరంలో నీటి సరఫరా వ్యయాలు భరించలేని విధంగా ఉన్నాయని, అంతేకాకుండా ప్రస్తుతమున్న సరఫరా సదుపాయాలు సుదీర్ఘ కాలం స్థిరంగా నిర్వహించలేని విధంగా ఉన్నట్టు వెల్లడయిందని నేను చెప్పాను. నా అభిప్రాయంతో ఆ ఉన్నతాధికారులు (సివిల్ ఇంజనీర్లు) ఏకీభవించలేదు. వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న కావేరీ నది నుంచి పైప్‌లైన్స్ ద్వారా నగరానికి నీటిని తీసుకువస్తున్నామని, కలవరపడాల్సిన అవసరమేమీ లేదని వారు వాదించారు. సరే, ఇప్పుడు ఈ హై–టెక్ సిటీ తీవ్ర నీటి ఎద్దడితో సతమతమవుతోంది. ఈ సమస్య మరింతగా విషమించనున్నది. మరి భారతదేశ అత్యంత అధునాతన నగర నీటి సరఫరా బాధ్యత నిర్వహిస్తున్న ప్రాజ్ఞులు, తాము అమలుపరుస్తున్న నీటి సరఫరా పథకాలపై పునరాలోచించి, వాటికి ప్రత్యామ్నాయ ప్రణాళికలను రూపొందిస్తారా? బహుశా...! అని మాత్రమే అనుకోవల్సి వున్నది. మహానగరాలలోని ప్రజలకు, పరిశ్రమలకు అవసరమైన నీటిని (బాగా ఖర్చుతో కూడిన) అధునాతన ఇంజనీరింగ్ పరిష్కారాల ద్వారా సమృద్ధిగా సరఫరా చేయవచ్చన్న విధానకర్తల కలలు కరిగిపోతున్నాయిబీ నిర్దేశిత విధానాలకనుగుణంగా పథకాలు రూపొందించి, అమలుపరిచే ప్రభుత్వాధికారుల కృషి ఫలించడం లేదు. ఈ విపత్కర పరిస్థితికి బెంగళూరు నగరం అద్దం పడుతోంది. ఈ జల సంక్షోభానికి ఆ నగరం మొదటిదీ కాదు, చివరిదీ కాబోదు. బెంగళూరు మహానగరానికి సుదూర గతంలో అనేక సరస్సుల నుంచి నీటి సరఫరా జరుగుతూ ఉండేది. నగర పరిధిలోని ఆ సరస్సులన్నిటినీ వాననీటిని భద్రపరిచేందుకు, వరదలను నివారించేందుకు సృష్టించారు. కాలక్రమేణా నగరం విస్తరించింది. జనాభా పెరిగింది. నగర నీటి అవసరాలను సరస్సులు తీర్చలేని పరిస్థితి వచ్చింది. దీంతో 1974లో కావేరీ నదీ జలాల సరఫరా పథకాన్ని రూపొందించారు. ఈ పథకంలో భాగంగా తొలుత కావేరీ నది నుంచి నీటిని 490 మీటర్ల ఎత్తుకు పంపింగ్ చేస్తారు. అక్కడ నుంచి 100 కిలోమీటర్లకు పైగా ఆ నీటిని రవాణా చేసి నగర ప్రజలకు అందుబాటులో ఉంచుతారు. నగర ఇంజనీర్లతో నేను జరిపిన చర్చల్లో ఆ ఇంజనీరింగ్ అద్భుతం నాల్గవ దశను అమలు పరచడంలో నిమగ్నమై ఉన్నారని అర్థమయింది. నేను ముందే చెప్పినట్టు నగరంలో సంభావ్య నీటి కొరత గురించి కలవరపడేందుకు సరైన కారణమేదీ వారికి కనిపించలేదు మరి. ఇంజనీర్లు కొన్ని వాస్తవాలను నిర్లక్ష్యం చేస్తున్నారని కూడా నేను నిష్కర్షగా చెప్పాను. అవి: (1) బెంగళూరు నగరంలోనూ, పరిసర ప్రాంతాలలోనూ భూగర్భ జలాల వినియోగం అంతకంతకూ పెరుగుతోంది. దీన్నిబట్టి నీటి సరఫరా సరైన విధంగా, సంపూర్ణంగా జరగడం లేదనేది స్పష్టమయిందిబీ (2) నగరం భౌగోళికంగా విస్తరిస్తోంది. ఈ విస్తరణతో పాటు జనాభా కూడా పెరుగుతోంది. గతంలో ఎన్నడో నిర్మించిన మురికి నీటిపారుదల వ్యవస్థలు విస్తరిస్తోన్న నగరం, పెరుగుతోన్న జనాభా అవసరాలకు అనుగుణంగా లేవుబీ (3) ఉత్పాదితమవుతోన్న మురుగునీరు, వ్యర్థ పదార్థాలను శుద్ధి చేయడం లేదని నగర పాలనాధికారులే ఒప్పుకుంటున్నారు. దీనివల్ల నగరంలోని సరస్సులు, చెరువులు, వివిధ నీటి వనరులు కలుషితమై పోతున్నాయి. నేను ఎత్తి చూపిన ఈ వాస్తవాలను కూడా ఆ ఇంజనీర్లు సీరియస్‌గా తీసుకోలేదు. అవేమీ పెద్ద సమస్యలు కావని, కాబోవనే ధీమాను వారు వ్యక్తం చేశారు. భవిష్యత్తు అంతా చక్కగా ఉంటుందని పరిపూర్ణ ఆశాభావం వారిలో నిండుగా కనిపించింది. రోజుకు 720 మిలియన్ లీటర్ల (ఎమ్ఎల్‌డి) మురుగునీటిని శుద్ధి చేసే సామర్థ్యం నగర పాలనా వ్యవస్థకు ఉన్నదని వారు ఘనంగా చెప్పుకున్నారు. అత్యంత అధునాతన సాంకేతికతలు తమకు అందుబాటులో ఉన్నాయని, అవి పెద్ద ఎత్తున ఉత్పాదితమవుతోన్న వ్యర్థ పదార్థాలను పూర్తిగా శుద్ధి చేయగలుగుతాయని వారు గొప్పగా చెప్పారు. సరే, ప్రస్తుత పరిస్థితులకు వద్దాం. 2010 సంవత్సరంలో బెంగళూరు నగర దినసరి అవసరాలు 1,125 మిలియన్ లీటర్లు కాగా ఇప్పుడది రోజుకు 2600 మిలియన్ లీటర్లకు పెరిగింది. ఈ అవసరాలలో సగ భాగాన్ని కావేరీ నది తీరుస్తోంది. మిగతా సరఫరాలకు భూగర్భ జలాలపై ఆధారపడుతున్నారు. మరింత స్పష్టంగా చెప్పాలంటే నగర నీటి అవసరాలు పూర్తిగా తీరడం లేదు. దీంతో నగర వాసులు నీటిని సమకూర్చుకునేందుకు బోర్‌వెల్స్‌ను స్వయంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. వర్షపాతంలో అస్థిరత్వం బాగా పెరిగిపోవడంతో కొత్తగా ఏర్పాటు చేసుకున్న నీటి వనరులు శీఘ్రగతిన ఎండిపోతున్నాయి. అయినా ప్రాజ్ఞులైన నగర ఇంజనీర్లు సంక్షోభాన్ని అర్థం చేసుకున్నట్టుగా లేదు. వారు ఇంకా తమ పాత కలలే కంటున్నారు. త్వరలో ప్రారంభమవనున్న కావేరీ ప్రాజెక్టు ఐదవ దశతో నీటి సరఫరాకు సంబంధించిన సమస్త సమస్యలు పరిష్కారమై పోతాయని నగర చీఫ్ ఇంజనీర్ ఎంతో నమ్మకంగా చెప్పారు. మురుగునీటి వ్యవస్థల కథ కూడా నీటి సరఫరా నిర్వహణకు భిన్నంగా లేదు. మురుగునీటి శుద్ధికి అవసరమైన సదుపాయాలను నిర్మించారు. బెంగళూరు నగరానికి రోజుకు 1,167.50 మిలియన్ లీటర్ల మురుగునీటిని శుద్ధి చేసే సామర్థ్యం ఉన్నదని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు 2021 నివేదిక పేర్కొంది. ఉన్న సామర్థ్యాన్ని సద్వినియోగం చేసుకోవడం కూడా 75 శాతం మేరకు మెరుగుపడింది. అయితే ఉత్పాదితమవుతున్న మురుగు నీరు, దాని శుద్ధి చేయగల సామర్థ్యం మధ్య అంతరం అంతకంతకూ పెరుగుతోంది. ప్రస్తుత నీటి అవసరాలు పూర్తిగా తీరుతాయని భావిస్తే ఉత్పాదితమయ్యే మురుగు నీరు రోజుకు 2000 మిలియన్ లీటర్లుగా ఉంటుంది. అంటే అందులో సగానికి పైగా శుద్ధి చేయబడనిదిగా ఉండిపోతుంది. ఈ సమస్య నధిగమించేందుకు నగర అధికారుల మధ్య చాలాసార్లు చర్చలు జరిగాయి. అయినా పరిస్థితులు ఒక దశాబ్దం క్రితం ఎలా ఉన్నాయో ఇప్పుడూ అలానే ఉన్నాయి! మహా నగరాల నీటి సరఫరా ప్రణాళికల్లో ఇదొక నిజమైన సంక్షోభం. పెరుగుతున్న అవసరాలను, అందుకనుగుణంగా మార్పులు చేసేందుకు గల అవకాశాలను అవగాహన చేసుకోవడంలో మన అసమర్థత, అశక్తతే అసలు సంక్షోభం సుమా! వాస్తవమేమిటంటే బెంగళూరులో వర్షాలు బాగానే కురుస్తున్నాయి. ఆ వాననీటిని సంరక్షించి, భూగర్భ జలాలను పునశ్శక్తిమంతం చేయగల సరస్సులు కూడా నగరంలో చాలా పెద్ద సంఖ్యలో ఉన్నాయి. ప్రతి వాన బొట్టును కాపాడుకుని, తీవ్ర నీటి కొరత కాలంలో ఉపయోగించుకోవాలి. అప్పుడు మాత్రమే నగర మురుగునీటి పారుదల వ్యవస్థను సక్రమంగా, సమర్థంగా నిర్వహించుకోవచ్చు. అయితే ఇదెలా సాధ్యం? మురుగునీటిని పైప్‌లైన్ల ద్వారా రవాణా చేయడం కాకుండా వ్యర్థ పదార్థాలన్నిటినీ ట్యాంకర్ల ద్వారా సేకరించి శుద్ధి చేసి పునర్వినియోగించుకోవాలి. అయితే ఇందుకు మన నీటి వ్యవస్థల నిర్వహణ ఇంజనీర్లు తమ పగటి కలలకు స్వస్తి చెప్పి వాస్తవికంగా ఆలోచించాలి.

# సిర్పూరులో బీఆర్ఎస్ ఖాళీ

**కాగజ్‌నగర్ :** సిర్పూరు నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఖాళీ అయింది. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప గురువారం రాత్రి జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ షాహిన్ సుల్తానా, వైస్‌చైర్మన్ రాజేందర్‌తో సహా పలువురు కౌన్సిలర్లు, ఆయా మండలాలకు చెందిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు కూడా చేరటంతో నియోజకవర్గంలో బీఆర్ఎస్ పూర్తిగా ఖాళీ అయింది. వారం రోజుల క్రితం బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తులు కుదుర్చుకోవటంతోనే తాను పార్టీ వీడుతున్నట్టు మాజీఎమ్మెల్యే కోనప్ప ప్రకటించారు. ఎన్నికల సమయంలో తనకు ప్రత్యర్థిగా ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో బీఆర్ఎస్ పార్టీ పొత్తు పెట్టుకోవడం నచ్చక తాను పార్టీని వీడినట్టు ప్రకటించారు. ప్రస్తుతం పార్టీ నుంచి కోనేరు కోనప్ప వెళ్లిపోవటంతో ఆ స్థానం ఎవరికి కేటాయిస్తారన్నది ఇంతవరకు ప్రకటించలేదు. కాగా హైదరాబాద్‌లో ఉమ్మడిజిల్లా బీఆర్ఎస్ నేతలతో మాజీసీఎం కేసీఆర్ సమావేశం నిర్వహించి ఇక్కడి పరిస్థితులపై వాకబు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం బీఆర్ఎస్ జిల్లా బాధ్యతలు ఎవరికి కేటాయిస్తారు అనే అంశం ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్ ఎంపీగా మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కును ప్రకటించగా ఉమ్మడి జిల్లాలో ప్రచారం చేసేందుకు క్యాడర్‌ను ఏర్పాటు చేసుకుంటున్నారు. కాగజ్‌నగర్‌లోనే బీఆర్ఎస్ బహిరంగ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీలో కీలకనాయకులు లేకపోవటంతో కొంత మంది కార్యకర్తలు హైరనా పడుతున్నారు. తాము నమ్ముకున్న పార్టీకి పగ్గాలు పట్టే వారే లేని పరిస్థితి రావటంపై ఆందోళన చెందుతున్నారు. బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తుతో ఉమ్మడి జిల్లాలో రాజకీయ సమీకరణాలు మారాయి. రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీకి సిర్పూరు బరిలో ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు 40వేల ఓట్లు వచ్చాయి. రాష్ట్రంలో ఎక్కడ కూడా ఇంత ఓట్లు రాలేదు. త్వరలోనే జరిగే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ కలిసి పాల్గొంటున్నాయి. బీఎస్పీకి రాష్ట్రంలో రెండు చోట్ల సీట్లను కేటాయించారు. ఒకటి నాగర్‌కర్నూల్, మరొకటి హైదరాబాద్. ఈ ప్రాంతంలోనే బీఎస్పీకి అధిక ఓట్లు వచ్చాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లానుంచి ఎంపీ సీటు బీఎస్పీకి వచ్చేట్టు చూడాలని ఈ ప్రాంత కార్యకర్తలు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై వారం రోజులుగా ఒత్తిడి తెస్తున్నారు. హైదరాబాద్‌లో రెండుమార్లు మాజీ సీఎం కేసీఆర్‌తో చర్చలు జరిపినా కూడా బీఎస్పీకి సీటు కేటాయించకుండా బీఆర్ఎస్‌కే కేటాయించారు. దీంతో సిర్పూరు నియోజకవర్గ కార్యకర్తలు బీఎస్పీ రాష్ట్రకార్యదర్శి సిడాం గణపతి ఇంట్లో శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ కార్యకర్తలు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

# ఫోన్ ట్యాపింగ్...

## సంచలన విషయాలు వెల్లడించిన ప్రణీత్ రావు..!




**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్‌లో ఉండగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే నాయకులు, ప్రముఖుల ఫోన్‌లను తాను ట్యాపింగ్ చేసినట్లు విచారణలో మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు ఒప్పుకొన్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఏకంగా టీపీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకుని ట్యాపింగ్‌కు పాల్పడ్డారని తెలుస్తోంది. రేవంత్ ఆయన సహచర బృందం కదలికలను గుర్తించడంతో పాటు ఎన్నికల్లో కాంగ్రె స్‌కు డబ్బులు ఎక్కడినుంచి, ఏయే మార్గాల్లో, ఎవరెవరు సర్దుబాటు చేస్తున్నారు..? అనే వివరాలను ప్రణీత్ ట్యాపింగ్ చేశారు. ముఖ్యంగా ఎన్నికలకు కొద్ది నెలల ముందు నుంచి రేవంత్‌తో పాటు ఆయనకు అత్యంత సన్నిహితులు, సహకరించే అందరి ఫోన్‌లపైనా ట్యాపింగ్ కొనసాగినట్లు ఆధారాలు లభించినట్లు తెలిసింది. అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ ఆదేశాల మేరకు నడుచుకున్న ప్రణీత్.. రాజకీయ నాయకులు, పోలీసులతో పాటు ప్రైవేటు వ్యక్తుల సహకారం కూడా తీసుకున్నారు. ఎక్కడికక్కడ తమకు అందుతున్న సమాచారం, ఫోన్ నంబర్ల ఆధారంగా ఎస్ఐబీ ప్రధాన కార్యాలయం, ఇతర వార్ రూంల నుంచి రోజుల వ్యవధిలోనే వందల ఫోన్‌ల ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. హార్డ్ డిస్క్‌ల ధ్వంసం, కీలక పత్రాల దహనం కేసు దర్యాప్తులో భాగంగా ప్రణీత్ ఫోన్‌లోని వాట్సాప్ చాటింగ్‌లను దర్యాప్తు అధికారులు పరిశీలించగా బీఆర్ఎస్ నేతలతో పాటు ప్రైవేటు వ్యక్తుల నుంచి వచ్చిన సందేశాలను పరిశీలించారు. ఎన్నికల్లో డబ్బులు ఎవరెవరి చేతులు మారుతున్నాయన్న సమాచారం గుర్తించి కట్టడి చేశారని స్పష్టమైంది. అరెస్టు సమయంలో ప్రణీత్‌రావును ప్రాథమికంగా విచారించగా ఒక ఎస్పీ, ఎస్ఐబీ అప్పటి చీఫ్ ఆదేశాల మేరకే తాను, తన బృందం పనిచేసినట్లు వెల్లడించినట్లు తెలిసింది. ప్రణీత్‌ను కస్టడీకి తీసుకుని విచారించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. ఏడు రోజుల కస్టడీ కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కాగా, ప్రణీత్‌రావు కేసుకు సంబంధించి ఇప్పటివరకు జరిగిన దర్యాప్తుపై సీఎం రేవంత్ పోలీసు ఉన్నతాధికారుల నుంచి ఆరా తీసినట్లు సమాచారం. దీంతో వారు సమగ్ర నివేదిక అందించారని తెలిసింది. ప్రణీత్ వ్యవహారంలో వెలుగులోకి వచ్చిన వ్యక్తుల పేర్లు.. అనుసరించాల్సిన విధానాలపై సీఎంకు వివరించినట్లు సమాచారం. చట్ట వ్యతిరేకంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేసినట్లు తెలిసింది. ప్రణీత్‌తో అంటకాగి కుట్రలో భాగస్వాములైన ఎస్ఐబీ అప్పటి ఉన్నతాధికారులను నేడో రేపో విచారించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పంజాగుట్ట పోలీసులు వారికి నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఎన్నికల ముందు పనిచేసినవారిపై దృష్టిపెట్టినట్లు సమాచారం. కొన్ని నియోజకవర్గాల్లో అధికారులు వారి ఇళ్లలోనే ప్రత్యేక గదుల్లో (వార్ రూమ్‌లు) ఏర్పాట్లు చేసి, ట్యాపింగ్‌కు పాల్పడినట్లు గుర్తించారు.

# కాళీపట్నం కట్టిన కథల గుడి..!

కాళీపట్నం రామారావు మాస్టారు తన తరంలో అందరికంటే పెద్దవారేం కాదు. కానీ, వయసుకు మించిన పెద్దరికంతో మెలిగేవారాయన. తెల్లని దుస్తుల్లో ఎప్పుడూ నింపాదిగా స్పందించే మాస్టారును, ఆయన కంటే చిన్నవారే కాదు, పెద్దవారు సైతం గౌరవించేవారు. అందుకే ఆ దేవుడికి గానీ మాస్టారు ఎదురుపడితే, ఆయన కూడా మాస్టారుకు నమస్కరిస్తాడని ప్రముఖ కథా రచయిత రావిశాస్త్రి వ్యాఖ్యానించారు. కథా నిలయం అనేది తెలుగు సాహిత్యంలో ఒక మహా నిర్మాణం. ఏ భారతీయ భాషల్లో, ఏ ప్రక్రియకూ ఇటువంటి ఏర్పాటు లేకపోవడం తెలుగువారు గర్వపడాల్సిన విషయం. తొంభై శాతం మంది తెలుగువారికి ఈ విషయం తెలియకపోవడం సిగ్గుపడాల్సి విషయం. ఆ ధవళ గాంభీర్యం వెనుక సముద్రమంత కల్లోలం దాగి ఉన్నదని చాలా కొద్దిమందికి మాత్రమే తెలుసు. ఓ మామూలు గ్రామ కరణం ఇంట్లో ఐదుగురు సంతానంలో పెద్దవాడిగా జన్మించిన మాస్టారిది స్థితిమంతుల కుటుంబం కాకపోయినా, చిన్నతనంలో బాధ్యతలేం పెద్దగా భుజాలకెక్కలేదు. అందరి పిల్లల్లాగే అల్లరి అలవాటు కావడంతో తండ్రి ఆయనను ఆట కట్టించే ప్రయత్నం చేశారు. మాస్టారి చదువు బాధ్యతను ఆయన మాస్టర్లకే అప్పగించారు తండ్రి. దాంతో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంలలో పలువురి సహాయ సహకారాలతో చదువు కొనసాగించారు. పదో తరగతి పూర్తయిన తర్వాత జబ్బు చేయడంతో స్వగ్రామం మురపాక చేరుకున్నారు. అప్పుడే అక్కడి రామకృష్ణ గ్రంథాలయంలోని పుస్తకాలతో సావాసం ఏర్పడింది. ఆంధ్ర పత్రికలు, భారతులు, డిటెక్టివ్ నవలలు, మను చరిత్ర, వసు చరిత్ర, తిరుపతి వేంకటకవుల గ్రంథాలు, వేయి పడగలు ఒక్కటేమిటి అన్నింటినీ నమిలిపారేశారు. అక్కడి నుంచి అన్వేషణ ప్రారంభమైంది. జీవిత పరమార్థం ఏమిటి? అని చింతన మొదలై ఇల్లొదిలి పారిపోయారు. కానీ, రెండ్రోజుల్లో తిరిగి వచ్చేశారు. తర్వాత చిత్రలేఖనంపై ఆసక్తి పెరిగి కొన్నేండ్ల పాటు విస్తృతంగా బొమ్మలు వేశారు. చదువు నిమిత్తం వివిధ ప్రాంతాల్లో తిరిగిన మాస్టారు చివరికి విశాఖపట్నం చేరుకున్నారు. అక్కడి హిందూ రీడింగ్ రూంలోని పుస్తకాల ద్వారా చలం, విశ్వనాథ, శ్రీపాద తదితరులు పరిచయమయ్యారు. దాంతో ఆయనలో మళ్లీ కల్లోలం మొదలైంది. ప్రపంచం గురించీ, జీవిత లక్ష్యం గురించీ ఆలోచిస్తూ వేదాలు చదువాలని మరోసారి ఇల్లు వదిలిపెట్టి వెళ్లిపోయారు. రాజమండ్రి వేద పాఠశాలలో చేరాలనుకున్నారు. కానీ, ఎందుకనో ఆ ప్రయత్నాలు విరమించుకొని మళ్లీ ఇల్లు చేరుకున్నారు. అప్పటి నుంచి రచనా వ్యాసాంగం ప్రారంభించారు. ఆయనలోని ఆలోచనాధారను బయటకు ఉరికించడానికి కథ ఒక వాహిక అయింది. అయినా, ఆయన కుదురుగా ఉండలేకపోయారు. వచ్చిన ఉద్యోగాలు వదిలేశారు. రాని ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేశారు. పెళ్లయినా ఊళ్ల పట్టుకుతిరిగారు. చివరికి సెయింట్ ఆంథోనీ స్కూలులో ఉపాధ్యాయుడిగా చేరి, అక్కడే పదవీ విరమణ చేశారు. ఆ మధ్య కాలంలో సాహిత్య, సాంస్కృతిక, రాజకీయ రంగాల్లో పెను తుపానులు చెలరేగాయి. అవన్నీ కాళీపట్నం రామారావు మాస్టారి కథలకు నేపథ్యమయ్యాయి. జాతీయవాదం, అభ్యుదయం, నక్సలిజం, విప్లవం తదితర భావాలు సాహిత్యంలోకి వెల్లువెత్తాయి. విచిత్రం ఏమంటే, విప్లవ రచయితల సంఘం ఏర్పడి, విప్లవ రాజకీయాలు తెలుగు సాహిత్యాన్ని శాసిస్తున్న తరుణంలో మాస్టారు అస్త్ర సన్యాసం చేశారు. 1973 తర్వాత ఆయన కథలేమీ రాయలేదు. రెండు దశాబ్దాల తర్వాత 'సంకల్పం' అనే కథ రాశారు. బాధ్యతలు స్వీకరించాల్సిన వయసులో సత్యాన్వేషణ చేసిన ఫలితంగా అప్పుడు ఆయన భుజాలు బరువెక్కాయి. ఒకవైపు తల్లిదండ్రుల మరణాలు, పిల్లల వివాహాలు, అనారోగ్యాలు ఆయనను కథా రచన వైపు దృష్టిమరల్చనీయలేదు. అయితే, పలు విలువైన కథా సంకలనాలు ప్రచురించి కథా సాహిత్యానికి తనదైన చేర్పు చేశారు. వీటితోపాటు నేటి 'కథ' శీర్షిక నిర్వహణ, కథా కథనం, కథలెలా రాస్తారు, కథలెందుకు రాస్తారు వంటి విలువైన ప్రచురణలు వెలువరించారు. కథల మాస్టారుగా తన స్థాయిని చాటిచెప్పారు. ఈ క్రమంలోనే ఎన్నో అవార్డులు, రివార్డులు స్వీకరించారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఆ మొత్తాలను తన వ్యక్తిగత అవసరాలకు ఆయన వాడుకోలేదు. రావిశాస్త్రి మీద అభిమానంతో ఆయన పేరిట గ్రంథాలయం నెలకొల్పాలని, ఒక బస్ షెల్టర్ ఏర్పాటుచేయాలని తొలుత అనుకున్నప్పటికీ తనను ఇంతవాడిని చేసిన కథకే ఒక ఆలయం నిర్మించాలని నిర్ణయించుకున్నారు. అలా 22 ఫిబ్రవరి 1997న కథా నిలయం భవనానికి ప్రారంభోత్సవం జరిగింది. ఎలాంటి నిబంధనలూ విధించుకోకుండా మొత్తం కథలను ఒకచోట చేర్చాలని కాళీపట్నం రామారావు మాస్టారు ప్రతినబూనారు. అహరహం శ్రమించి చాలావరకు సాధించారు. ఆయన హయాంలోనే ఏర్పాటైన ట్రస్టు ఇప్పుడు అదే బాధ్యతలతో తలమునకలుగా ఉంది. కథా నిలయం అనేది తెలుగు సాహిత్యంలో ఒక మహా నిర్మాణం. ఏ భారతీయ భాషల్లో, ఏ ప్రక్రియకూ ఇటువంటి ఏర్పాటు లేకపోవడం తెలుగువారు గర్వపడాల్సిన విషయం. తొంభై శాతం మంది తెలుగువారికి ఈ విషయం తెలియకపోవడం సిగ్గుపడాల్సిన విషయం. తెలుగు కథను ఒకచోట చేర్చి, ఒక ఉనికి కల్పిస్తున్న వారితో భుజం కలపటం ప్రతి తెలుగువాడి గురుతర బాధ్యతను అందరూ గుర్తించాలని ఆశిద్దాం. కథా నిలయం అనేది తెలుగు సాహిత్యంలో ఒక మహా నిర్మాణం. ఏ భారతీయ భాషల్లో, ఏ ప్రక్రియకూ ఇటువంటి ఏర్పాటు లేకపోవడం తెలుగువారు గర్వపడాల్సిన విషయం. తొంభై శాతం మంది తెలుగువారికి ఈ విషయం తెలియకపోవడం సిగ్గుపడాల్సి విషయం.

# పంటలు, గొంతులు ఎండుతున్నాయ్ సాగునీరే కాదు తాగునీటికీ కటకటే




చౌటుప్పల్ : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారుతోంది. ఒక వైపు భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. వర్షాభావ పరిస్థితులతో ఈ ఏడు వర్షాలు తక్కువవడంతో చెరువులు, కుంట ల్లో నీరు అంతంతగానే చేరింది. భూగర్భజలాలు రోజు రోజుకు అడుగంటిపోవడంతో బోర్లు, బావులు వట్టి పోతున్నాయి. బోర్లు, బావుల కింద సాగుచేసిన పైరు ఎండి పోతోంది. పంటలను రక్షించుకునేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది రైతులు ట్యాంకర్ల ద్వారా నీరందిస్తూ కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఎండిన వరి పైరు పశువులకు మేతగా మారుతుండడంతో రైతు వేదన వర్ణణాతీతంగా మారుతోంది. పంటలు ఎండి పోతుండడంతో కూలి దొరకక మరో వైపు కూలీలు పనులు వెతుక్కుంటూ సుదూర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. చౌటుప్పల్ మునిసిపాలిటీలోని లింగోజీగూడకు చెందిన రైతు సంకమడ్డి అయిలయ్యయాదవ్ ఆరు ఎకరాల్లో వరి సాగు చేస్తున్నాడు. అందులో నాలుగు ఎకరాలు సొంత పొలం, పక్కనే మరో రెండు ఎకరాలు కౌలుకు తీసుకు న్నాడు. వానా కాలంలో ఈ ఆరు ఎకరాల పొలంలో వరి పంటను సాగు చేయగా, మరికొంత సాగు నీరు మిగులు బాటుగా ఉన్నట్టు అనిపించింది. దీంతో ఆ రైతు యాసంగిలో కూడా ఆరు ఎకరాల్లో వరిపంటను సాగు చేశాడు. సంక్రాంతి పండుగ (2024 జనవరి 15) వరకు సాగు నీరు వరి పంట పొలానికి సరిపడా లభించింది. ఇక అక్కడి నుంచి రెండు బోర్లలో రోజు రోజుకు నీరు తగ్గిపోవడం కనిపించింది. బోర్లలో నీరు 50శాతానికి పైగా తగ్గి పోవడంతో కౌలుకు తీసుకున్న రెండు ఎకరాల వరి పంట పొ లానికి నీరు అం దక ఎండిపోవడం ఆరంభమైంది. రెండెరాల వరి పూర్తిగా ఎండిపోవడంతో తన పశువులను మేపుతున్నాడు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని రాజాపేట మండలం బొం దుగుల పారుపల్లి, బూరుగుపల్లి, చల్లూరు, జాల, సింగారం గ్రామాల్లో రైతులు సాగుచేసి న పంట పొలాలు ఎండి పోతున్నాయి. కోతుల బాధ తో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టిసారించకుండా వరి పంటలు సాగు చేశారు. కరెంట్ సరఫరాలో అంతరా యం భూగర్భజలాలు అడుగంటుతుండడంతో రైతుల కు సాగు నీటి కష్టాలు మొదలయ్యాయి. భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లికి చెందిన కౌలు రైతు కాసాని వెంకటేష్ రెండు ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. 15 రోజుల నుంచి ఎండలు తీవ్రమవుతుం డడం, కరెంట్ సరఫరా సక్రమంగా లేకపోవడం, భూగర్భజలాలు అడుగంటి రెండు బోర్లలో నీరు సక్రమంగా పొలాల్లోకి రాకపోవడంతో ఎకరం పొలం ఎండిపోయింది.

# జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లకు అధికారులు సన్నాహాలు...!



జగిత్యాల : జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. యేటా వరిసాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతూ వస్తోంది. ఎస్సారెస్పీ నీటితో చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు నిండడం, ఆశించినస్థాయిలో సాగునీరు అం దడంతో వరి సాగు రైతుల సంఖ్య యేటా పెరుగుతూనే ఉంది. గత యా సంగితో పోలిస్తే ఈ సారి సాగు విస్తీర్ణం పెరగడంతో ధాన్యం కొనుగోలు కు అధికారులు అదే తరహాలో సన్నాహాలు చేస్తున్నారు. మార్చి చివరి వారం, ఏప్రిల్ మొదటి వారంలో పంట చేతి కొచ్చే సమయం కావడంతో రైతులకు మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు అనుగుణంగా ఇటీవల జగిత్యాల కలెక్టరేట్ కార్యా లయంలో అదనపు కలెక్టర్ పర్శ రాంబాబు ధాన్యం కొనుగోలు కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. సన్నరకాలకు ప్రభుత్వం ఇచ్చే ధర గిట్టుబాటు కాకపోవడంతో రైతులు వానాకాలం సీజన్‌లో ప్రైవేటు కొనుగోలు కేంద్రాల వైపే మొగ్గు చూపడం తో ప్రభుత్వ లక్ష్యం నెరవేర లేదు. యాసంగిలో 407 కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేసి 5,65,241 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.. కొనుగోలు కేంద్రాల వద్ద సిబ్బంది అం దుబాటులో లేకపోవడం తేమ పేరుతో ధరలు తగ్గించడం ఇతరత్రా సమ స్యలు ఉన్నాయని ఆరోపణలు వినిపించినా అధికారులు మాత్రం ఇందు కు భిన్నంగా సమాధానం ఇస్తున్నారు.

# పల్లెల్లో గాడి తప్పిన పాలన..!



గట్టు, మార్చి 16 : సర్పంచుల పదవీ కాలం ముగిసింది. రెండు మూడు గ్రామాలకు కలిపి ప్రభుత్వం ఒక ప్రత్యేకాధికారిని నియమించింది. ఒక్కరే అన్ని గ్రామా లను చూసుకోవాల్సి రావడంతో పర్యవేక్షణ సక్రమంగా సాగడం లేదు. గట్టు మండలంలోని మిట్టదడ్డి, మాచర్ల, ఆలూరు తదితర గ్రామాలను గురువారం 'ఆంధ్రజ్యోతి' పరిశీలించింది. ఆయా గ్రామాల్లో సమస్యలను తెలుసుకు న్నది. గట్టు మండలంలో మొత్తం 27 గ్రామ పంచాయతీ లుండగా, తొమ్మిది మంది ప్రత్యేకాధికారులను నియమించారు. ఒక్కరే రెండు మూడు గ్రామాలను పర్యవేక్షించాల్సి ఉండటం ఇబ్బందిగా మారింది. బాధ్యతలు స్వీకరించిన మొదట్లో వారు ఒకటి రెండు రోజులు ఆయా గ్రామాల్లో పర్యటించారు. ఆ తర్వాత గ్రామాల వైపు కన్నెత్తి చూడ టం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో గ్రామ కార్యదర్శులే అన్ని బాధ్యతలు చూసుకోవాల్సి వస్తోంది. దీంతో సమస్యలు పరిష్కారం కావడం లేదు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది.

# రిజిస్ట్రేషన్ల శాఖలో అక్రమాల పర్వం...!

రాంనగర్ : ఉమ్మడి జిల్లా పరిధిలోని రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయాల్లో అక్రమాల పర్వం కొనసాగుతోందని, భూములు, ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించిన ప్రక్రియలో నిబంధనలకు తిలోదకాలిస్తున్నారన్న విమర్శలున్నాయి. ఆస్తుల రేట్ల ఆధారంగా వసూళ్ల పర్వం కొనసాగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కార్యాలయాల్లో పని జరగాలంటే ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడిందని, నేరుగా వెళితే పనులు జరుగవని ప్రజలు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొన్ని కార్యాలయాల్లో అధికారులు ప్రైవేటు వ్యక్తులను నియమించుకుని మరీ దందా సాగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఉమ్మడి జిల్లా పరిధిలోని రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయాల్లో అక్రమాల పర్వం కొనసాగుతోందని, భూములు, ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించిన ప్రక్రియలో నిబంధనలకు తిలోదకాలిస్తున్నారన్న విమర్శలున్నాయి. ఆస్తుల రేట్ల ఆధారంగా వసూళ్ల పర్వం కొనసాగుతోందన్న ఆరోపణలు




వెల్లువెత్తుతున్నాయి. కార్యాలయాల్లో పని జరగాలంటే ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడిందని, నేరుగా వెళితే పనులు జరుగవని ప్రజలు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొన్ని కార్యాలయాల్లో అధికారులు ప్రైవేటు వ్యక్తులను నియమించుకుని మరీ దందా సాగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఉమ్మడి జిల్లాలో హనుమకొండలోని జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంతో పాటు మరో 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి.

# కుష్ఠ నివారణకు ఇంటింటా సర్వే....!




సిరిసిల్ల : కుష్ఠ వ్యాధి నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. 2027 వరకు కుష్ఠ వ్యాధి కేసులను జీరోకు తగ్గించాలని ఏటా ఇంటింటి సర్వే చేస్తోంది. ముందస్తుగానే లక్షణాలు గుర్తించి వైద్య సేవలు అందిస్తోంది. కుష్ఠ వ్యాధి ప్రాణాంతకమైనది కాకపోయిన నిర్లక్ష్యం చేస్తే శాశ్వత వైకల్యానికి గురవుతారు. ఆ పరిస్థితులు రాకుండా జాతీయ ఆరోగ్య మిషన్ ప్రత్యేక సర్వేను ఏటా చేపడుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొవిడ్ సమయంలో 2020లో సర్వే నామమాత్రంగా సాగింది. 2021లో సర్వే చేపట్టలేదు. ఈ క్రమంలో కుష్ఠ వ్యాధి లక్షణాలు ఎక్కువ మందిలో కనిపిస్తున్నాయని భావించి సర్వేను 2022లో డిసెంబరులో 6 నుంచి 22 వరకు సర్వే చేపట్టారు. 2023లో ఆగస్టు 16 నుంచి 31 వరకు ఇంటింటా లెప్రసీ సర్వే నిర్వహించారు. సర్వేలో లక్షణాలు కనిపించిన వారికి పరీక్షలు జరిపి మందులు ఇచ్చారు. ఎనిమిది మందిని గుర్తించారు. ఇదే క్రమంలో ఈ సంవత్సరం ఈ నెల 11న సర్వే ప్రారంభించారు. సర్వే ఈ నెల 24 వరకు కొనసాగనుంది. కుష్ఠ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే అంగవైకల్యానికి దారి తీస్తుంది. ముందుగానే గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా అరికట్టడం సులువు అవుతుందని భావిస్తున్నారు. వ్యాధిని అరికట్టడం చాలా సులువుగా మారినా ప్రజల్లో, కుటుంబ సభ్యుల్లో వారి పట్ల చిన్నచూపు కనిపిస్తోంది. జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు, రెండు మున్సిపాలిటీలు ఉన్నాయి. జిల్లాలో 2011 జనాభా లెక్కల ప్రకారం 5 లక్షల 52 వేల జనాభా ఉంది. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో 4.35 లక్షల జనాభా ఉంది. వీటి ఆధారంగా 14 రోజులపాటు 484 బృందాలుగా వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పరీక్షలు చేస్తున్నారు. జిల్లాలోని 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 2 అర్బన్ హెల్త్ సెంటర్‌లు, నాలుగు 24 గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సిరిసిల్ల జిల్లా ఆసుపత్రి, వేములవాడ ఏరియా ఆసుపత్రి, 89 ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో ఆశావర్కర్ల బృందాలు సర్వే చేస్తున్నాయి. ఒక్కో బృందానికి ఆరోగ్య కేంద్రాల పరిధిలో నోడల్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు పర్యవేక్షించారు. దీంతోపాటు కుష్ఠ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి కరపత్రాలు, బ్యానర్ల ద్వారా ప్రచారం చేశారు. జిల్లాలో జాతీయ కుష్ఠ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వ్యాధి గ్రస్థులను గుర్తించే దిశగా కొనసాగుతున్న ఇంటింటి సర్వేలో ఇప్పటి వరకు లక్షా 55 వేల 870 మందికి పరీక్షలు చేశారు. ఇందులో 490 మందిని అనుమానితులుగా గుర్తించారు. వీరిలో ఐదుగురికి బహుళ ఔషధ చికిత్సను అందిస్తున్నారు. మిగతా అనుమానిత వ్యక్తులకు త్వరలో పూర్తిస్థాయిలో పరీక్షలు చేయనున్నారు. జిల్లాలో ప్రస్తుతం 24 మంది చికిత్స పొందుతున్నారు. కుష్ఠ వ్యాధిని గుర్తించిన వారికి అవసరమైన మందులు ఇచ్చారు. శాశ్వత అంగవైకల్యానికి గురికాకుండా అవసరమైన వారికి హైదరాబాద్‌లో శస్త్ర చికిత్స చేయిస్తున్నారు. శస్త్ర చికిత్స అనంతరం వారికి పౌష్టికాహారం, ఇతర అవసరాలకు రూ.5 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ప్రభుత్వ పరంగా పింఛన్లతోపాటు ఎంసీఆర్, మందుల కిట్లు అందిస్తున్నారు. జిల్లా ఇన్‌చార్జి వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత, ఆధ్వర్యంలో సర్వే కొనసాగుతోంది. డిప్యూటీ పారామెడికల్ అధికారి చేపూరి శ్రీనివాస్, కూనసురేష్, రేవూరి కాశీనాథం, రెబెల్లి శ్రీనివాసస్వామి పర్యవేక్షిస్తున్నారు. వ్యాధిక్రిములు శరీరంలోకి ప్రవేశించిన తరువాత రెండు నుంచి ఏడు రోజుల్లో లక్షణాలు బయటపడుతాయి. ఈ వ్యాధితో చర్మం, మ్యూకస్ మెంబ్రేన్ నరాలు రోగానికి గురవుతాయి. రోగ నిరోధకశక్తిని బట్టి లక్షణాలు మారుతుంటాయి.

# మీలో ఈ అనారోగ్య లక్షణాలు ఉన్నాయా.. అయితే కాలేయం ప్రమాదంలో పడ్డట్టే..!



జీవక్రియల నిర్వహణలో, పోషకాల నిలువలో కీలకపాత్ర పోషిస్తుంది. ఆల్కహాల్ తాగేవారిలో కాలేయ సమస్యలు ఎక్కువగా వస్తుంటాయి. అయితే వైరల్ ఇన్ఫెక్షన్‌లు, ఊబకాయం, జన్యుపరమైన కారణాలవల్ల ఆల్కహాల్ అలవాటు లేని వారిలో కూడా కాలేయ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాలేయం సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకు ముప్పువాటిల్లే ప్రమాదం ఉంది. కాబట్టి కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే దానికి సంబంధించిన సమస్యలను ముందే గుర్తించగలగాలి. తద్వారా సకాలంలో చికిత్స చేయించుకుని సమస్య నుంచి బయటపడవచ్చు. కాలేయ సమస్యలను ముందే గుర్తించాలంటే.. కాలేయంలో అనారోగ్యానికి గురైనప్పుడు మనలో కనిపించే కొన్ని లక్షణాలపై అవగాహన ఉండాలి. ఆ లక్షణాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం

**అలసట-బలహీనత :** నిరంతర అలసట, బలహీనత అనేవి కాలేయ సమస్యను గురించి తెలిపే ప్రారంభ సంకేతాలు. కాబట్టి నిరంతరం అలసటగా అనిపిస్తున్నట్లయితే వెంటనే ఆరోగ్య నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం. **మూత్రం రంగు :** కాలేయ సమస్యల వల్ల మూత్రం రంగు మారుతుంది. సాధారణంగా ఈ స్థితిలో మూత్రం గోధుమ రంగులోకి మారుతుంది. మూత్రంలో బైలిరుబిన్ ఉండటం వల్ల ఇలా జరుగుతుంది. ఇది సాధారణంగా కాలేయం ద్వారా తొలగించబడుతుంది. కాలేయంలో సమస్య ఉన్నప్పుడు ఆ ప్రక్రియ సులువుగా జరగదు కాబట్టి మూత్రం రంగులో మార్పు తెలుస్తుంది.


**మలం రంగు :** మలం లేత రంగులో లేదంటే మట్టి రంగులో ఉందంటే కాలేయంలో సమస్య ఉందని అర్థం. కాలేయంలో సమస్యవల్ల దానిలో ఉత్పత్తి అయ్యే పిత్త పరిమాణం తగ్గి మలం రంగు మారుతుంది.

**ఎపిగాస్ట్రిక్ నొప్పి :** ఈ ఎపిగాస్ట్రిక్ నొప్పి ఉదరం పైభాగంలో వస్తుంది. ఇది కాలేయం వాపు, విస్తరణకు సంకేతం. ఈ నొప్పి తేలికపాటిగా ఉండొచ్చు, చాలా తీవ్రంగా ఉండొచ్చు. కొవ్వు పదార్థాలున్న ఆహారం తిన్నప్పుడు ఈ నొప్పి పెరుగుతుంది.

**కాళ్ల వాపు :** సిర్రోసిస్ లాంటి కాలేయ సమస్యలతో ద్రవాల నిలుపుదల కారణంగా వాపు సంభవించవచ్చు. శరీరంలో ద్రవం పేరుకుపోయి పాదాలు, చీలమండల్లో వాపు వస్తుంది.

# కిడ్నీ వ్యాధులను ముందుగానే ఎలా గుర్తించాలి....?

వాటి పనితీరు ఆధారంగా మిగతా శరీర భాగాలు సమతుల్యం చెంది సమర్థవంతంగా పనిచేసి శరీరానికి రక్షణ కల్పిస్తాయి. ప్రస్తుత కాలంలో అత్యాధునిక వైద్య పద్ధతులు ఎన్ని వచ్చినా ఆందోళన కలిగించే అసంక్రామ్యత దీర్ఘకాల వ్యాధుల జాబితాలో కిడ్నీ సమస్య ఒకటి ప్రపంచవ్యాప్తంగా వేధిస్తోంది. కిడ్నీ వ్యాధులకు అనేక కారణాలు ఉన్నా.. ప్రధానంగా జీవన విధానంలో మార్పులు, పెయిన్ కిల్లర్స్ ఎక్కువగా వాడటం, హై బీపీ, షుగర్, గాలి, నీటి కాలుష్యం ప్రధానమైనవి. అదేవిధంగా శరీరంలో వేరే అవయవాల పనితీరు దెబ్బతిన్నప్పుడు కూడా ఆ ప్రభావం కిడ్నీ మీద పడి కిడ్నీ వైఫల్యానికి కూడా దారితీస్తుంది. దేశంలో ఏటా రెండు లక్షల మంది కొత్తగా కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నట్లు అంచనా. మన దేశంలో 10 కోట్ల మంది కిడ్నీ బాధితులున్నారు. ప్రపంచవ్యాప్తంగా 850 మిలియన్ల మంది ఈ వ్యాధితో బాధపడుతున్నట్లు వైద్య ఆరోగ్య గణాంకాలు చెబుతున్నాయి. ఏటా దీర్ఘకాల కిడ్నీ వ్యాధులతో 2.4 మిలియన్ల మంది చనిపోతున్నట్టు అంచనా. ప్రతి పది మందిలో ఒకరు కిడ్నీ వ్యాధిగ్రస్థులుగా ఉన్నారు. రోజు రోజుకు ప్రపంచవ్యాప్తంగా దీర్ఘకాలిక కిడ్నీ సమస్యలు (క్రానిక్ కిడ్నీ డిసీజ్) వేధిస్తున్న నేపథ్యంలో 2040 నాటికి ప్రపంచ మరణాలలో ఐదో స్థానాన్ని కిడ్నీ సంబంధిత వ్యాధులే ఆక్రమిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య అధ్యయనాలు పేర్కొంటున్నాయి. మన దేశంలో ప్రత్యేకించి%ా% గ్రామీణ ప్రాంతాల్లో స్పష్టమైన కారణమేది లేకుండా కిడ్నీలు దెబ్బతినడం చూస్తున్నాం. పర్యావరణంలోని విషతుల్యాలు, భార లోహాల ప్రభావం, ఒంట్లో నీటి శాతం తగ్గటం వంటివి ఇందుకు దోహదం చేస్తుండొచ్చని భావిస్తున్నారు. అలాగే గాలి కాలుష్యం ప్రమాదకరంగా పరిణమిస్తోంది. గాలి కాలుష్యానికి దీర్ఘకాల కిడ్నీ జబ్బులకు సంబంధం ఉంటున్నట్టు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అధిక వేడి మూలంగానూ, ముఖ్యంగా తగినంత నీరు తాగకపోతే కిడ్నీలు దెబ్బతినే అవకాశం ఉంది.



# ఈ డీటాక్స్ డ్రింక్స్‌తో అందం, ఆరోగ్యం సొంతం



ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలని కోరుకోని వారంటూ ఉండరు. ఈ క్రమంలో డీటాక్స్ డ్రింక్స్‌కు విపరీతమైన ఆదరణ పెరుగుతోంది. ఆధునిక జీవనశైలిలో ఒత్తిడితో చిత్తయ్యే రోజుల్లో శరీరంలో పేరుకుపోయే వ్యర్థాలను బయటకు పంపే ప్రక్రియ డీటాక్స్ డ్రింక్స్‌తో సాధ్యం కావడంతో వీటిని తీసుకునేందుకు పలువురు ఆసక్తి చేపుతున్నారు. డీటాక్సిఫికేషన్ ప్రక్రియలో శరీరానికి సహకరించేందుకు మనం తీసుకునే ఆహారంలో మార్పులు తప్పనిసరని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. డీటాక్సిఫికేషన్ ప్రక్రియలో శరీరంలోని కీలక అవయవాలు శుభ్రం అవుతాయి. వందల ఏండ్లుగా డీటాక్సింగ్‌ను ఎందరో అనుసరిస్తున్నారని, ఇది ప్రాచీన థెరఫీ అని మ్యాగీ పనెల్ తన బుక్ ది డిటాక్స్ కుక్‌బుక్ అండ్ హెల్త్ ప్లాన్‌లో రాసుకొచ్చారు.

డీటాక్స్ జీర్ణ వ్యవస్థను శుభ్రం చేయడంతో పాటు శరీరం నుంచి వ్యర్థ పదార్ధాలను విసర్జించడంలో సహకరిస్తుంది. ఈ క్రమంలో డీటాక్స్ డ్రింక్స్ ఆదరణ పొందుతున్నాయి. శరీరం నుంచి వ్యర్థాలను తొలగించకుంటే అది కడుపుబ్బరం, గ్యాస్, తలనొప్పి, మలబద్ధకం, చర్మ సమస్యల వంటి పలు ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. రోజూ డీటాక్స్ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గడం, జీవ క్రియల వేగం పెరగడం, జీర్ణశక్తి మెరుగవడం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. ఇక ప్రతిరోజూ మనం ఎలాంటి డీటాక్స్ డ్రింక్స్ తీసుకోవచ్చంటే.

# తక్షణ శక్తికి....!



లంఖణం పరమౌషధం అంటారు. ఏదన్నా అనారోగ్యం వచ్చినప్పుడు ఒంట్లో శక్తి అంతా జీర్ణశక్తికి ఖర్చయిపోకుండా ఈ సూచన చేస్తారు. కానీ, ఇప్పటి రోజులు వేరు! ఉరుకుల పరుగుల జీవితంలో అనారోగ్యాన్ని తట్టుకుంటూనే రోజువారీ పనులకు కావల్సిన శక్తి అందుకోవాలి. అలాగని జీర్ణశక్తి మీద భారమూ పడకూడదు.

**దానికోసం ఉపయోగపడే కొన్ని ఆహార పదార్థాలు ఇవి...**

**చికెన్ సూప్:** ఇందులోని అమైనో యాసిడ్స్ కఫాన్ని నియంత్రిస్తాయి. వాపును, గొంతులో గరగరను తగ్గించే గుణమూ దీనికి ఉంది.


**అల్లం టీ:** రోగ నిరోధక శక్తిని పెంచి, వికారాన్ని తగ్గించి, జీర్ణవ్యవస్థకు సాయం చేస్తుంది.

**అరటిపండు:** తేలికగా జీర్ణమవుతుంది. ఇందులోని విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఒంట్లోని ఎలక్ట్రోలైట్స్‌ను సమతులంగా ఉంచుతుంది.

**ఆలుగడ్డ:** ఉడికించిన ఆలుగడ్డలు చక్కగా జీర్ణమవుతాయి. రుచిగానూ ఉంటాయి. వీటిలోని విటమిన్ సి, బి6 ఆరోగ్యాన్ని పుంజుకునేలా చేస్తాయి.

# మౌత్‌వాష్ వాడటం మంచిదేనా....

## నోటిలో పుండ్లు ఉంటే వాడొచ్చా?



మౌత్‌వాష్‌ను ఒకప్పుడు విలాసంగా భావించేవారు. ఇప్పుడలా కాదు. నలుగురిలో మాట్లాడే టప్పుడు అసౌకర్యంగా ఉండకూడదన్నా, నోరు తాజాగా అనిపించాలన్నా.. మౌత్‌వాష్ వాడేస్తున్నారు. ఫ్లోరైడ్ జోడించిన మౌత్‌వాష్ వల్ల పళ్లకు బలమనీ, ఆల్కహాల్ కలవని మౌత్‌వాష్ వల్ల దుష్ఫలితాలు తగ్గుతాయనీ, అలోవెరా లాంటి సహజ పదార్థాలు జోడించిన మౌత్‌వాష్ మరింత ప్రయోజనకరమని నిపుణులు చెబుతున్నారు. ఇంకా%ా %బ్యాక్టీరియాను అరికట్టి, పంటి ఎనామిల్‌ను కాపాడటంలో ఫ్లోరైడ్ కలిగిన మౌత్‌వాష్‌లు సాయపడతాయి. హానికర సూక్ష్మక్రిములను అడ్డుకుని.. చిగుళ్లు గట్టిగా ఉండేలా, వాపులాంటి సమస్యలు రాకుండా చూసుకుంటాయి. పంటి మీద మరకల్ని పోగొట్టి, మెరిసేలా చేస్తాయి. శ్వాసలో దుర్వాసన హరించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. నోటిలో ఏర్పడే పుండ్లను తగ్గించడంలోనూ కీలకపాత్ర పోషిస్తాయి. ..అయితే ఏ మౌత్‌వాష్ వాడాలి అనే విషయాన్ని దంతవైద్యుడిని సంప్రదించిన తర్వాతే నిర్ణయించుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్యనిపుణులు.

# ఈ సూపర్ ఫుడ్స్‌తో మెరిసే చర్మం సొంతం



కాంతులీనే చర్మం కోసం పలువురు రకరకాల చర్మ సంరక్షణ ఉత్పత్తులను వాడుతూ ప్రయోగాలు చేస్తుంటారు. చర్మ సౌందర్యాన్ని సహజ సిద్ధంగా పెంపొందించి చర్మ నిగారింపులో కీలకంగా పనిచేసే ఆహార పదార్థాలను మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. యూఎస్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ 2020 పరిశోధనా కథనంలో ప్రస్తావించిన వివరాల ప్రకారం పోషకాహారానికి చర్మ ఆరోగ్యంతో సంబంధం ఉందని వెల్లడైంది. లదెబ్బతిన్న చర్మాన్ని పోషకాహారం, మన ఆహారపు అలవాట్లతో చక్కదిద్దవచ్చని పోషకాహార నిపుణులతో పాటు డెర్మటాలజిస్టులూ చెబుతున్నారు. మీ చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలంటే ఐదు భారతీయ సూపర్ ఫుడ్స్‌ను ఎంచుకోవాలని ఎండీ, డెర్మటాలజిస్ట్ డాక్టర్ జుష్య భాటియా సరిన్ ఇన్‌స్టాగ్రాంలో షేర్ చేశారు.

నట్స్ నుంచి కూరగాయాలు, మసాలా దినుసులు, తృణధాన్యాల వంటివి వివిధ రెసిపీల్లో వాడితే చర్మ సంరక్షణ, చర్మ ఆరోగ్యం మెరుగవుతుందని చెబుతున్నారు. టమాటాలు చర్మ సౌందర్యానికి అద్భుతంగా పనిచేస్తాయని ఆమె చెబుతున్నారు. ఇందులో ఉండే లైకోపీన్ అనే యాంటీ ఏజింగ్, యాంటీఆక్సిడెంట్స్ చర్మానికి మేలు చేస్తాయి. టమాటా సూప్స్, టమాటా కర్రీ వంటి వండిన టమాటా డిష్‌లను అధికంగా తీసుకోవాలని ఇన్‌స్టాగ్రాం రీల్‌లో ఆమె వివరించారు. ఇంకా రెడ్ క్యారెట్స్, వాటర్ మెలన్స్, పపాయాల వంటివి కూడా చర్మ సంరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు.

# సమతుల ఆహారమే.. మన ఆరోగ్యానికి హామీ

మన ఆరోగ్యానికి సమతుల ఆహారమే హామీ ఇస్తుంది. రోజువారీ భోజనంలో అన్నంతోపాటు ఐదు రకాల రంగురంగుల కూరగాయలను సమపాళ్లలో తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేస్తే తినే పళ్లాన్నే కాకుండా మన జీవితాన్నీ రంగులమయం చేసుకోవచ్చు, ఆరోగ్యంగా బతికేయొచ్చు. క్యారట్లుజి 128 గ్రాములు తీసుకోవాలి. వీటిలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. రోజువారీగా అవసరమైన ఎ విటమిన్‌లో 119 శాతం దీన్నుంచి లభిస్తుంది. క్యాన్సర్ నివారణకు వీటిలో ఉండే బీటా కెరోటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ దోహదపడుతుంది. 30 గ్రాములు తీసుకోవాలి. రోజువారీ విటమిన్ ఎ అవసరంలో 16 శాతం లభిస్తుంది. అలానే విటమిన్ కె 120 శాతం అందుతుంది. క్యాన్సర్ ముప్పును పాలకూర తగ్గిస్తుంది.

91 గ్రాముల బ్రకోలి నుంచి రోజువారీ విటమిన్ కె 77 శాతం లభిస్తుంది. విటమిన్ సి 90 శాతం అందుతుంది. అదనంగా ఫోలేట్, మాంగనీస్, పొటాషియం కూడా లభిస్తాయి.



గరుడ వార్త



# అసలైన టైమ్ కోసం రెడీ!



బాలీవుడ్ స్టార్ కపుల్ దీపికా పదుకొణె, రణవీర్ సింగ్ ఇటీవల తమ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్ చెప్పిన విషయం తెలిసిందే బాలీవుడ్ స్టార్ కపుల్ దీపికా పదుకొణె, రణవీర్ సింగ్ ఇటీవల తమ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్ చెప్పిన విషయం తెలిసిందే. మరికొద్ది రోజుల్లో తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు సోషల్ మీడియాలో వెల్లడించారు. సెప్టెంబర్ లో బిడ్డకు జన్మనివ్వబోతున్నట్లు దీపిక ఇన్ స్టాలో పోస్ట్ కూడా పెట్టింది. పెళ్లైన ఆరేళ్ల తర్వాత దీపిక తల్లి కాబోతుండడంతో ఫ్యాన్స్, సన్నిహితులు, సినీ ప్రముఖులు ఇప్పటికీ శుభాకాంక్షలు చెబుతున్నారు. దీపికా పదుకొణె ఇప్పటికే సైన్ చేసిన సినిమాల షూటింగ్స్ పరిస్థితేంటని చాలా మంది నెటిజన్లతోపాటు మూవీ లవర్స్ సందేహాలు వ్యక్తం చేశారు. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న సైన్స్ ఫిక్షన్ మూవీ కల్కి 2898 ఏడీ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది. దీంతో పాటు బాలీవుడ్ డైరెక్టర్ రోహిత్ శెట్టి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సింగం ఎగైన్ మూవీలోనూ కీలక పాత్ర పోషిస్తోంది. అయితే ఆయా సినిమాల షూటింగ్స్ కు దీపిక బ్రేక్ ఇవ్వనున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో.. తాజాగా ఈ బ్యూటీ ముంబయి ఎయిర్ పోర్ట్ లో తళుక్కుమంది. స్టైలిష్ అవతార్ ఉన్న దీపిక.. షూటింగ్ కు బయలుదేరింది. దీంతో షూటింగ్ లకు బ్రేక్ ఇవ్వనున్నట్లు వస్తున్న వార్తలకు చెక్ పెట్టింది. డెలివరీ సమయంలో సరైన విరామం తీసుకుని తన బిడ్డతో ఉండేందుకు వీలుగా దీపిక ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ప్రభాస్ కల్కి మూవీతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టనుంది దీపికా పదుకొణె. దీంతో ఆమె ప్రెగ్నెంట్ అని తెలిసిన తర్వాత.. ఆ సినిమా రిలీజ్ పై ఆందోళన వ్యక్తం చేశారు ఫ్యాన్స్. కానీ ఇప్పటికే దీపిక తన షూటింగ్ పార్ట్ అంతా కంప్లీట్ చేసినట్లు తెలుస్తోంది. ఏదేమైనా ఫ్యాన్స్ మాత్రం దీపిక ప్రెగ్నెన్సీ కారణంగా ప్రభాస్ సినిమా రిలీజ్ ఆలస్యం కాకూడదని కోరుకుంటున్నారు. ఇక ఆరేళ్ల పాటు డేటింగ్ లో ఉన్న రణవీర్ సింగ్, దీపిక 2018 నవంబర్ 14న ఇటలీలోని లేక్ కోమోలో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కించిన రొమాంటిక్ చిత్రం గోలియోం కీ రాస్లీలా రామ్ లీలా సెట్స్‌లో వీరిద్దరూ తొలిసారి కలుసుకున్నారు. ఆ తర్వాత బాజీరావ్ మస్తానీ, పద్మావత్ చిత్రాల్లో దీపిక, రణవీర్ కలిసి నటించారు. ఇలా ప్రేమలో పడ్డ వీరిద్దరూ.. త్వరలోనే తల్లిదండ్రులు కాబోతున్నారు.



సౌత్ ఇండస్ట్రీలో ఇప్పుడు రాజమౌళి తర్వాత ఆ స్థాయిలో గుర్తింపు అందుకుంటున్న దర్శకులలో అట్లీ కూడా టాప్ లిస్టులో ఉంటాడు అని చెప్పవచ్చు %దీఎ: ౧బజుఃుఃుఇ ఐవంఎ ఎ 11 మీుథీ 2024 6:12 ౯ావీ% సౌత్ ఇండస్ట్రీలో ఇప్పుడు రాజమౌళి తర్వాత ఆ స్థాయిలో గుర్తింపు అందుకుంటున్న దర్శకులలో అట్లీ కూడా టాప్ లిస్టులో ఉంటాడు అని చెప్పవచ్చు. బాలీవుడ్ స్టార్ హీరో షారుక్ ఖాన్ తో అతను చేసిన జవాన్ సినిమా ఏ స్థాయిలో సక్సెస్ అయిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. బాక్సాఫీస్ వద్ద మొదటిసారి 1000 కోట్ల రుచి చూసిన ఈ దర్శకుడు తదుపరి సినిమాను అంతకుమించి అనేలా తెరపైకి తీసుకురావాలి అని అనుకుంటూ ఉన్నాడు. ఇక ప్రస్తుతం అతని లిస్టులో అగ్ర హీరోలే ఉన్నారు. బాలీవుడ్ లో అయితే చాలామంది అట్లీతో సినిమా చేయాలి అని ఆలోచనతో ఉన్నారు. అతను అడిగితే డేట్స్ ఇవ్వడానికి ఏమాత్రం వెనుకడుగు వేయరు అని చెప్పవచ్చు. ఇక అల్లు అర్జున్ తో ఇదివరకే ఒక ప్రాజెక్టు ఉంటుంది అని క్లారిటీ అయితే వచ్చేసింది. అయితే స్క్రిప్ట్ ఓకే అయ్యిందా లేదా అనే విషయంలో మాత్రం ఎలాంటి టాక్ అయితే బయటకు రాలేదు. అల్లు

## ఇద్దరికి 200 కోట్లకు పైనే..?


అర్జున్ అయితే పుష్ప 2 తరువాత అట్లీతో సినిమా చేయాలి అని ఆలోచనతో ఉన్నాడు. ఎందుకంటే ఆ తర్వాత సినిమా తప్పకుండా అంతకుమించి అనేలా ఉండాలి.. అందుకే లిస్టులో త్రివిక్రమ్ ఉన్నప్పటికీ కూడా బన్నీ అట్లీని లైన్ లోకి తీసుకు వస్తున్నాడు. ఇక తర్వాత ఎలాగూ సందీప్ రెడ్డి వంగా కూడా ఉన్నాడు. కాబట్టి పర్ఫెక్ట్ లైన్ అని అనుకుంటున్నాడు. అయితే అల్లు అర్జున్ తో చేయబోయే అట్లీ సినిమాలను సన్ పిక్చర్స్ నిర్మించే అవకాశం ఉంది. అయితే ఇద్దరి పారితోషకాలు ఊహించని రేంజ్ లోనే ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా అట్లీ అయితే దాదాపు 60 కోట్లకు పైగా రెమ్యునరేషన్ తో పాటు సినిమా విడుదలైన తర్వాత బిజినెస్ లో వాటా కూడా అడిగే విధంగా డీల్ సెట్ చేసుకోవాలని అనుకుంటున్నాడట. ఇక అల్లు అర్జున్ పుష్ప 2 తర్వాత తన పారితోషికాన్ని ఏకంగా 100 కోట్లు దాటించినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఆ సినిమా తప్పకుండా 700 కోట్లు రేంజ్ లో బిజినెస్ చేస్తుంది అని ఇండస్ట్రీలో టాక్ అయితే ఉంది. ఇక ఏమాత్రం వెయ్యి కోట్లు దాటిన బన్నీ రెమ్యునరేషన్ 120 కోట్లకు చేరువయ్యే అవకాశం ఉంటుంది. దీంతో అట్లీ బన్నీ కలిస్తే ఈ ఇద్దరి పారితోషకాలే కోసమే సన్ పిక్చర్స్ దాదాపు 200 కోట్ల వరకు ఖర్చు చేయాల్సిన అవసరం ఉంటుంది. సినిమా బడ్జెట్ ఎంత లేదన్నా 250 కోట్లు ఉంటుంది. ఈ లెక్కన చూస్తే అట్లీ అల్లు అర్జున్ కాంబినేషన్ కోసం దాదాపు 450 కోట్లకు పైగానే ఖర్చు చేయాల్సిన పరిస్థితి రావచ్చు. మరి ఇంత రిస్క్ సన్ పిక్చర్స్ తీసుకుంటుందా లేదా అనేది కాలమే సమాధానం చెప్పాలి.

# ఎన్టీఆర్ ఇచ్చిన స్ట్రోక్ గుర్తుందా..




అయితే ఇదే తరుణంలో ఓ వర్గం ఫ్యాన్స్ నెగిటివ్ కామెంట్స్ కూడా చాలా వైరల్‌గా మారుతుంటాయి సినిమా ఇండస్ట్రీలో స్టార్ హీరోలు ఎవరి పనుల్లో వారు చాలా బిజీగా ఉంటారు. స్టార్స్ ఒకరికొకరు ఎదురుపడితే మాత్రం చాలా హ్యాపీగా కౌగిలించుకొని ఎంతో ఆప్యాయంగా మాట్లాడుకుంటూ ఉంటారు. ఇక అగ్ర హీరోలు ఒకే ఫ్రేమ్ లో కనిపిస్తే ఫ్యాన్స్ ఆనందాలు అంతా ఇంతా ఉండవు. అయితే ఇదే తరుణంలో ఓ వర్గం ఫ్యాన్స్ నెగిటివ్ కామెంట్స్ కూడా చాలా వైరల్‌గా మారుతుంటాయి. బాక్సాఫీస్ రికార్డులపై పోస్టర్స్ పై ఎంత పాజిటివ్ గా ఉన్నా కూడా సోషల్ మీడియాలో ఊహించని స్థాయిలో నెగెటివిటీ అనేది పెరిగిపోతుంది. కొంతమంది స్టార్ హీరోలు సెలబ్రిటీలు సోషల్ మీడియాలో ఉన్న నెగెటివిటీని చూసి భయపడి అందులోకి రావాలని అనుకోవడం లేదు అంటే పరిస్థితి ఏ రేంజ్ లో ఉందొ చెప్పవచ్చు. ఇక ఫ్యాన్స్ మధ్యలో గొడవలు కామెంట్స్ వరకు కాకుండా భౌతిక దాడులకు కూడా దారితీస్తున్నాయి. రీసెంట్గా అల్లు అర్జున్ ప్రభాస్ ఫ్యాన్స్ మధ్యలో కొట్లాట ఎంత వైరల్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే ఈ తరహా గొడవలు ఇప్పటివి కాదు. చాలా కాలంగా కొనసాగుతున్నవే. కొందరు అయితే ఏకంగా చంపేవరకు వెళ్లిన విధానం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. గతంలో పవన్ కళ్యాణ్ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు మధ్య కూడా గొడవలు ఎక్కువగానే జరిగాయి. ఇక ఆ గొడవల విషయంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులకు ఇచ్చిన స్ట్రోక్ మాత్రం అప్పట్లో హాట్ టాపిక్ గా నిలిచింది. ఇక లేటెస్ట్ గా ఫ్యాన్స్ వార్స్ కొనసాగుతున్న తరుణంలో ఆ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఎన్టీఆర్ ఏమన్నారంటే.. కేవలం నా అభిమానులకు మాత్రమే కాదు. అందరికి ఇచ్చే ఒకే ఒక్క సందేశం. మా నటీనటులలో ఎవరు ఈ స్థాయిలో గొడవపడి తిట్టుకున్న సందర్భాలు లేవు. అభిమానాలు సినిమాల వరకు ఓకే. రెండు గంటలు చూసే సినిమా కొరకు మీకు గొడవల్లోకి వెళ్ళకూడదు. నా అభిమానులు అయితే గొడవల్లోకి వెళ్లరు అని అనుకుంటున్నాను. కానీ వెళ్లే ఆలోచన ఉన్నవారు అయితే నా అభిమానులుగా ఉండవద్దు అని నేను కోరుకుంటున్నాను. ఎప్పుడైనా సరే దేశం తల్లిదండ్రులు శ్రేయోభిలాషులు మిత్రులు భార్యాభర్తలు.. ఆ తర్వాతే మీ అభిమాన నటీనటులు అని ఎన్టీఆర్ ఇచ్చిన సందేశం అందరినీ ఎంతగానో ఆలోచింపజేసింది. ఒక విధంగా సినీ తారలందరూ కూడా ఇలానే చెబితే బాగుంటుంది అని అభిప్రాయాలు కూడా వచ్చాయి. ఇక గతంలో మహేష్ బాబు కూడా భరత్ అనే నేను సినిమా ఈవెంట్ జు ఎన్టీఆర్ ను గెస్ట్ గా పిలిచిన విషయం తెలిసిందే. మేము మేము బాగానే ఉంటాం. మారాల్సింది మీరే అంటూ గొడవలు పడకూడదు అని మంచి సందేశం ఇచ్చాడు. స్టార్ హీరోలు అయితే ఎలాంటి అభ్యంతరాలు లేకుండా చాలా ఫ్రెండ్లీగా కొనసాగుతున్నారు. మరి ఫ్యాన్స్ వారిని ఎప్పుడు అర్థం చేసుకుంటారో.

# వచ్చేవన్నీ క్రేజీ కాంబినేషన్లే..



విజయ్ దేవరకొండ లైగర్ సినిమా సక్సెస్ అయ్యి ఉంటే ఇప్పుడు విజయ్ లైనప్ మరోలా ఉండదేమో విజయ్ దేవరకొండ లైగర్ సినిమా సక్సెస్ అయ్యి ఉంటే ఇప్పుడు విజయ్ లైనప్ మరోలా ఉండదేమో. ముఖ్యంగా కరణ్ జోహార్ తోనే ఒక సినిమా ఎనౌన్స్ చేసేవారు. ఇక పూరి జగన్నాథ్ దర్శకత్వంలోనే జనగణమన సినిమా కూడా సెట్స్ పైకి వచ్చేది. కానీ లైగర్ దెబ్బకు ఆ ప్లాన్స్ క్యాన్సిల్ అయిన విషయం తెలిసిందే. ఇక విజయ్ మళ్ళీ ఎప్పటిలానే తన రెగ్యులర్ ఫార్మాట్ లో సక్సెస్ కొట్టాలని ఫిక్స్ అయ్యాడు. ఇప్పటికే శివ నిర్వాణ దర్శకత్వంలో ఖుషి సినిమాతో ప్రేక్షకులను మెప్పించే ప్రయత్నం చేశాడు ఆ సినిమా పరవాలేదు అనిపించింది. ఇక ప్రస్తుతం ఫ్యామిలీ స్టార్ తో పూర్తిస్థాయిలో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధమయ్యాడు. గీతగోవిందం ఫేమ్ పరశురామ్ కాంబినేషన్లో తప్పకుండా మరొక హిట్టు అందుతుంది అనే నమ్మకంతో ఉన్నాడు. ఈ సినిమా ఏప్రిల్ 5వ తేదీన విడుదల కాబోతున్న విషయం తెలిసిందే.వచ్చే ఏడాది కూడా రెండు అలాగే ఈ ఏడాది విజయ్ దేవరకొండ మరొక క్రేజీ ప్రాజెక్టులో కనిపించబోతున్నాడు. ఆ సినిమా మరేదో కాదు.నాగ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతి మూవీస్ ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న ఈ పాన్ వరల్డ్ సినిమాలో విజయ్ కూడా ఒక ప్రత్యేకమైన పాత్రలో కనిపించబోతున్నాడు. డైరెక్టర్ నాగ్ అశ్విన్ మొదటి సినిమా ఎవడే సుబ్రహ్మణ్యం లో విజయ్ ఒక ఫ్రెండ్ పాత్రలో నటించాడు. ఇక మహానటి సినిమాలో కూడా అతను సమంత కు జోడిగా నటించాడు. దీంతో ఆ బాండింగ్ తోనే అతను ఇప్పుడు నాగ్ అశ్విన్ కోరిక మేరకు కల్కి లో నటిస్తున్నాడు. ఈ ప్రాజెక్టుపై అంచనాలు గట్టిగానే ఉన్నాయి. అలాగే లిస్టులో గౌతమ్ తిన్ననూరి సినిమా కూడా ఉంది. ఈ సినిమాలో అతను ఒక పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా కనిపించబోతున్నాడు. స్పై యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ కు ఆ మధ్య బ్రేకులు పడ్డాయి. లేదంట త్వరగానే ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేవారు. సితార ఎంటర్టైన్మెంట్ నిర్మిస్తోన్న ఈ సినిమా షూటింగ్ అనుకున్నట్లు జరిగితే ఈ ఏడాది చివర్లోనే రావచ్చు. ఇక విజయ్ లిస్టులో మరో ఇద్దరి దర్శకులు కూడా ఉన్నారు. త్వరలోనే న్యూ కాంబినేషన్స్ పై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఇక అప్పుడెప్పుడో సుకుమార్ తో కూడా ఒక సినిమా చేయబోతున్నట్లు విజయ్ అఫీషియల్ గానే క్లారిటీ ఇచ్చాడు. మరి ఆ ప్రాజెక్టు ఎప్పుడు సెట్స్ పైకి వస్తుందో చూడాలి.





# అయోధ్యలో అపోలో సేవలు..

రామ్ చరణ్ భార్య ఉపాసన కొణిదెల తన తాత కుటుంబ సభ్యులతో కలిసి రామ్ రాగ్ సేవ చివరి రోజు వేడుకల కోసం అయోధ్య రామమందిరాన్ని సందర్శించారు రామ్ చరణ్ భార్య ఉపాసన కొణిదెల తన తాత కుటుంబ సభ్యులతో కలిసి రామ్ రాగ్ సేవ చివరి రోజు వేడుకల కోసం అయోధ్య రామమందిరాన్ని సందర్శించారు. అంతేకాదు ఈ విజిట్‌కి చాలా ప్రత్యేకత ఉంది. అక్కడ భక్తులకు సేవలందించేందుకు ఉపాసన స్వయంగా అపోలో ఆస్పత్రిని ప్రారంభించారు. అత్తమామలు, తాతయ్యతో కలిసి అయోధ్యకు వెళ్లిన ఉపాసన వారితో కలిసి ఉన్న ఫోటోలను సోషల్ మీడియాల్లో షేర్ చేసారు. అలాగే అయోధ్యలో యుపి సీఎం యోగి ఆధిత్యనాథ్‌తో కలిసి దిగిన ఫోటోను కూడా షేర్ చేసారు.బ్లాస్ట్ అయ్యేలా.. రామ మందిర్‌లో 48 రోజులుగా సాగుతున్న రామరాగ్ సేవ మార్చి 10తో ముగిసింది. ఒక ఎంటర్ ప్రెన్యూర్ గా ఉపాసన తన బిజీ జీవితం మధ్య చారిత్రాత్మక ఆలయాన్ని సందర్శించడానికి కొంత సమయం తీసుకున్నారు. ఇంతకుముందే తన ఉపాసన తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో తన కామినేని కుటుంబంతో కలిసి ప్రయాణిస్తున్న ఫోటోను షేర్ చేసింది. 'అయోధ్య చలో' అనే క్యాప్షన్‌ను జోడించింది. అలాగే రామమందిరం ముందు ఆమె తన తాతను కౌగిలించుకున్న ఒక విలువైన క్షణానికి సంబంధించిన ఫోటోను కూడా షేర్ చేసింది. నా హృదయం నిండిపోయింది. ధన్యవాదాలు తాతా! అంటూ మురిసిపోయింది.వచ్చే ఏడాది కూడా రెండు జనవరి 22న అయోధ్యలో విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి రామ్ చరణ్.. తన తండ్రి మెగాస్టార్ చిరంజీవి, తల్లి సురేఖ కొణిదెలతో కలిసి హాజరయ్యారు. ఆ సమయంలో ఉపాసన వారితో లేరు .. 48 సుదీర్ఘ భక్తి ఆచారాలు మరికొన్ని గంటల్లో ముగియబోతున్నందున ఇప్పుడు ఉపాసన ఆలయాన్ని సందర్శించారు. రాముని దర్శనం.. అపోలో విస్తరణ: అయోధ్య రాముడిని దర్శించుకోవడమే కాకుండా అక్కడ అపోలో హాస్పిటల్ కొత్త బ్రాంచిని ప్రారంభించిన ఉపాసన .. తాత ప్రతాప్ రెడ్డి లెగసీని ముందుకు సాగిస్తున్న వైనం ఆకర్షిస్తోంది.



జబర్దస్త్ యాంకర్ గా కెరీర్ స్టార్ చేసిన అనసూయ భరద్వాజ్ ఆ తర్వాత టెలివిజన్ ప్రపంచంలో స్టార్ సెలబ్రిటీగా మారిపోయింది జబర్దస్త్ యాంకర్ గా కెరీర్ స్టార్ చేసిన అనసూయ భరద్వాజ్ ఆ తర్వాత టెలివిజన్ ప్రపంచంలో స్టార్ సెలబ్రిటీగా మారిపోయింది. యాంకర్ అనే పదానికి సరికొత్త అర్థం తీసుకొచ్చిన ఆమె గ్లామర్ తోనే తనకంటూ ఒక ప్రత్యేకమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ను సంపాదించుకుంది. ఇక తర్వాత వెండితెరపై మొదలైన ప్రయాణం మరింత దూకుడుగా కొనసాగింది. రెగ్యులర్ కమర్షియల్ ఫార్మాట్లో వెళ్లకుండా మంచి కంటెంట్ ఉన్న క్యారెక్టర్ లను సెలెక్ట్ చేసుకుంటూ తన క్రేజ్ పెంచుకుంది. అలాగే లేడీ ఓరియంటెడ్ సినిమాలు కూడా చేసింది. అనంతరం మెల్లగా టెలివిజన్ ప్రపంచానికి బ్రేక్ ఇచ్చిన అనసూయ సోషల్ మీడియాలో మాత్రం ఎప్పటికప్పుడు తన గ్లామర్ తో మరింత ఎట్రాక్ట్ చేస్తూనే ఉంది. ఆమె ఎంత స్టైలిష్ డ్రెస్ వేసినా, అలాగే ఎంత ట్రెడిషనల్ లుక్ లో కనిపించినా కూడా గ్లామర్

## ట్రెడిషన్ డ్రెస్సులో కూడా.. అదే గ్లామర్ డోస్


మాత్రం అస్సలు తగ్గదు. ఆ విషయంలో మిగతా వారికి గట్టి పోటీని ఇస్తుంది అని చెప్పవచ్చు. ఇక రీసెంట్ గా అనసూయ పోస్ట్ చేసిన కొన్ని ఫోటోలు చూస్తే షాక్ అవ్వాల్సిందే. భర్తతో కలిసి దిగిన కొన్ని ఫోటోలు కూడా ఆమె పోస్ట్ చేసింది. లంగా వోని లో కనిపించిన అనసూయ భరద్వాజ్ వయ్యారంగా ఫోటోలకు స్టిల్స్ ఇస్తూ ఆశ్చర్యపరిచింది. అంతేకాకుండా మరొక లుక్కులో గాగుల్స్ పెట్టుకుని తన స్మైల్ తోనే కుర్రాళ్ల మతి పోగొట్టేసిందే. అనసూయ ఈ లంగా వోని పిక్ లో మాత్రం చాలా అందంగా ఉంది అంటూ ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. హాఫ్ శారీలో అనసూయ వయసు ఇంకా తగ్గింది అని మరి కొందరు అంటున్నారు. ఇక ఆమె పిల్లలకు సంబంధించిన మరి కొన్ని ఫోటోలు కూడా అనసూయ షేర్ చేసుకుంది. ఇక ఆమె సినిమా కెరీర్ విషయానికి.. వస్తే రంగస్థలం తర్వాత ఇండస్ట్రీలో మరింత బిజీగా మారిపోయిన విషయం తెలిసిందే. పాజిటివ్ నెగిటివ్ అని సంబంధం లేకుండా మంచి పవర్ఫుల్ క్యారెక్టర్స్ వస్తే ఏమాత్రం విడిచి పెట్టడం లేదు. పుష్ప సినిమాతో కూడా నటిగా మంచి గుర్తింపు అందుకుంది.

# అన్ను.. చీరలో సెగలు పుట్టించేలా..



అన్ను అంబానీ.. మన్మథుడు సినిమాలో మహేశ్వరి పాత్రలో నటించి ఒక్కసారిగా మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది మన్మథుడు సినిమాలో మహేశ్వరి పాత్రలో నటించి ఒక్కసారిగా మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. సరిగ్గా 20 ఏళ్ల క్రితం రిలీజైన ఈ సినిమా ద్వారా సిల్వర్ స్క్రీన్ కు హీరోయిన్ గా పరిచయమైంది. తొలి సినిమాలోనే స్టార్ హీరో నాగార్జునతో నటించే ఛాన్స్ కొట్టేసింది. తన బ్యూటీనెస్, యాక్టింగ్, లుక్స్ తో తెలుగు సినీ ప్రేక్షకులను కట్టి పడేసింది. లంగాఓణీలో ఈ అమ్మడి అందాన్ని ఇప్పటికీ ఎవరూ మర్చిపోలేరు. ఆ తర్వాత ప్రభాస్ తో రాఘవేంద్ర మూవీ చేసింది. కానీ ఆ సినిమా అంతగా మెప్పించలేకపోయింది. అయితే టాలీవుడ్ లో అన్ను చేసింది రెండే రెండు సినిమాలు.. కానీ క్రేజ్ మాత్రం ఓ రేంజ్ లో కొట్టేసింది. చివరగా అన్ను నటించిన సినిమా జై. ఈ కోలీవుడ్ మూవీ తర్వాత అన్షు.. ఒక్క సినిమా కూడా చేయలేదు. మూవీల కోసం లండన్ నుంచి ఇండియా వచ్చిన అన్షు. మళ్లీ అక్కడికే వెళ్లిపోయి మ్యారేజ్ చేసుకుని సెటిల్ అయిపోయింది.బ్లాస్ట్ అయ్యేలా.. కెరీర్ పీక్స్ లో ఉన్న సమయంలో లండన్ కు చెందిన సచిన్ సగ్గర్ ను పెళ్లి చేసుకుంది. అయితే ఆమె ఓ ఫ్యాషన్ డిజైనర్ కావడంతో మ్యారేజ్ అయిన తర్వాత లండన్ లో గార్మెంట్స్ బిజినెస్ స్టార్ట్ చేసింది. ఇక సినిమాలకు దూరమైనా.. సోషల్ మీడియా మాత్రం యాక్టివ్ గా ఉంటోంది. సింగిల్ తోపాటు ఫ్యామిలీ పిక్స్ షేర్ చేస్తుంటోంది. ఇటీవల మన్మథుడు వీడియోను రీక్రియేట్ చేసి షేర్ చేసింది. ఈ వీడియో చూసిన నెటిజన్లు 20 ఏళ్ల తర్వాత కూడా అన్షు అంతే అందంగా ఉందంటూ రీషేర్ చేశారు. వచ్చే ఏడాది కూడా రెండు వైట్ కలర్ ఫ్లోరల్ శారీ, స్లీవ్ లెస్ బ్లౌజ్ లో దిగిన పిక్స్ ను తాజాగా షేర్ చేసింది అన్షు. డీసెంట్ శారీలో అందాలు ఆరబోసింది. నడుము వొంపులతో మైమరచి పోయేలా చేస్తోంది. అందానికి ఇమేజ్ గా కనిపిస్తోంది. లుక్స్ తో ఫిదా చేస్తోంది. ప్రస్తుతం అన్షు కొత్త పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. జస్ట్ లుకింగ్ ఏ వావ్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మళ్లీ తెలుగు సినిమాలు చేయండంటూ రిక్వెస్ట్ చేస్తున్నారు. అయితే ఇటీవల మన్మథుడు మూవీ రీ రిలీజ్ టైమ్ లోనే ఇంటర్వ్యూతో ఆడియన్స్ ముందుకు వచ్చింది అన్షు.

# ఆ అందం తిరిగొచ్చినట్లేనా..



ఇండస్ట్రీలో ఎంత మంది హీరోయిన్స్ ఉన్నా కూడా అందులో అనుష్కకు ఉన్న క్రేజ్ మాత్రం చాలా డిఫరెంట్‌గా ఉంటుంది అని చెప్పాలి ఇండస్ట్రీలో ఎంత మంది హీరోయిన్స్ ఉన్నా కూడా అందులో అనుష్కకు ఉన్న క్రేజ్ మాత్రం చాలా డిఫరెంట్ గా ఉంటుంది అని చెప్పాలి. బాహుబలి లాంటి సక్సెస్ చూసిన తర్వాత కూడా ఆమె చాలా సెలెక్టివ్ గా సినిమాలు చేస్తూ ఉండడం విశేషం. అనుష్క ఓకే చెబితే అడ్వాన్స్ ఇవ్వడానికి ఎంతో మంది నిర్మాతలు సిద్ధంగా ఉన్నారు. ఆమెతో కథలు చెప్పాలి అని చాలామంది దర్శకులు కూడా లైన్లో ఉన్నారు. అయితే అనుష్క మాత్రం ఇప్పుడు రొటీన్ కమర్షియల్ సినిమాలకు పూర్తిగా దూరమవుతోంది. కేవలం డిఫరెంట్ కంటెంట్ ఉన్న సినిమాలే సెలెక్ట్ చేసుకుంటుంది. చిన్న పాత్ర అయినా సరే చాలా డిఫరెంట్ గా ఉండాలి అని ఎలా ఆలోచిస్తోం ది. ఇక అనుష్క బాహుబలి తర్వాత తన మును పటి అందాన్ని కోల్పోయింది అనేలా ఆ మధ్య చాలా రకాల కామెం ట్స్ అయితే వచ్చాయి. బాహుబలి అనంతరం వచ్చిన నుంచి వచ్చిన నిశ్శబ్దం సినిమా ఎలాంటి ఫలితం అందుకుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక మళ్ళీ చాలా గ్యాప్ తీసుకుని నవీన్ పోలిశెట్టితో చేసిన మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి మంచి సక్సెస్ అందుకుంది. అందులో కూడా అనుష్క కాస్త బొద్దుగానే కనిపించింది. కాస్త గ్రాఫిక్స్ తో ఆమె లావుగా కనిపించకుండా చేశారు అనేలా కూడా కొన్ని కామెంట్స్ కనిపించాయి. అయితే అనుష్క మునుపటిలా గా అందంగా కనిపించదా అనే సందేహాలు వస్తున్న తరుణం లో ఇప్పుడు ఆమె తదుపరి సినిమాలో చాలా నాజుగ్గా కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. లేటెస్ట్ గా ఆమెకు సంబంధించిన ఒక లుక్ కూడా వైరల్ గా మారింది. అందులో అనుష్క ఇంతకుముందు సినిమాల కంటే చాలా అందంగా కనిపిస్తోంది. బరువు కూడా తగ్గినట్లు అనిపిస్తోంది. ప్రస్తుతం అనుష్క కథానర్ అనే ఒక మలయాళం సినిమా చేస్తోంది.

# క్రెడిట్ కార్డుల వాడకంతో ఇవీ బెనిఫిట్లు.. పర్మిషన్‌తోనే ఓవర్ లిమిట్..!




ఇప్పుడు డిజిటల్ చెల్లింపులు, ఆన్ లైన్ కొనుగోళ్లు.. క్రెడిట్ కార్డులపై ఈ-కామర్స్ సంస్థల ద్వారా కొనుగోళ్లు జరిపితే డిస్కౌంట్లు అందుబాటులోకి వచ్చాయి. గతంతో పోలిస్తే ప్రస్తుతం క్రెడిట్ కార్డుల వాడకం పెరిగింది. క్రెడిట్ కార్డు ఉన్నదని ఇష్టారాజ్యంగా వాడకుండా సరిగ్గా వాడుకుంటే పలు బెనిఫిట్లు ఉన్నాయి. ఆర్థిక క్రమశిక్షణ అలవడుతుంది. బాధ్యతతో ఖర్చు చేస్తే మంచి క్రెడిట్ హిస్టరీ నిర్మించుకోవడంతోపాటు సకాలంలో బిల్లులు చెల్లిస్తే సిబిల్ స్కోర్ మెరుగ్గా ఉంటుంది. అయితే క్రెడిట్ కార్డుల వాడకంలో తలెత్తే సందేహాలకు ఆర్బీఐ కొన్ని జవాబులు ఇచ్చింది.

**కస్టమర్ల అనుమతితోనే క్రెడిట్ కార్డు జారీ చేయాలి**

కస్టమర్ల అనుమతితోనే క్రెడిట్ కార్డు సంస్థలు క్రెడిట్ కార్డులు జారీ చేయాలి. ఒకవేళ దరఖాస్తు చేసుకోకున్నా, క్రెడిట్ కార్డు జారీ చేస్తే దాన్ని యాక్టివేట్ చేయొద్దు. ఖాతాదారుల అభ్యర్థన మేరకు ఏడు రోజుల్లో ఆ కార్డును మూసేయాలి. ఈ ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత సమాచారం ఇస్తే కస్టమర్ తన వద్ద ఉన్న క్రెడిట్ కార్డును ధ్వంసం చేయాల్సి ఉంటుంది. సాధారణ క్రెడిట్ కార్డు యూజర్లతో పోలిస్తే బిజినెస్ క్రెడిట్ కార్డుల యాక్టివేషన్ లేదా క్లోజర్ కు ముందు తప్పనిసరిగా సంబంధిత క్రెడిట్ కార్డు సంస్థలు సమాచారం ఇవ్వాలి. యాడ్ ఆన్ కార్డులను మూసేయాలని సంబంధిత యూజర్ల అభ్యర్థన చేసినా, ప్రధాన క్రెడిట్ కార్డు దారుడికి తెలియజేయాల్సి ఉంటుంది.

**ఇలాగైతే క్రెడిట్ కార్డు వాడినట్లే..**

ఆర్థిక లావాదేవీలే కాక స్టేట్ మెంట్ తీసుకున్నా, పిన్ నంబర్ మార్చినా, లావాదేవీల లిమిట్ సవరించినా కార్డు వాడుతున్నట్లే పరిగణిస్తారు. ఇతర కారణాలతో సంబంధిత క్రెడిట్ కార్డు జారీ సంస్థ కస్టమర్ కేర్ కు కాల్ చేస్తే దాని వాడుతున్నట్లు పరిగణనలోకి తీసుకోరు.

# కొత్త ఈవీ పాలసీని ఆమోదించిన కేంద్రం...

## ఇక టెస్లాకు లైన్ క్లియర్


ఈ కొత్త విధానం కింద 500 మిలియన్ డాలర్ల (రూ.4,150 కోట్లు)కు తగ్గకుండా పెట్టుబడులతో కంపెనీలు ముందుకు రావాల్సి ఉంటుంది. అప్పుడే దేశంలో ఏర్పాటుచేసే విద్యుత్తు ఆధారిత వాహనాల తయారీ కేంద్రాలకుగాను ఆయా సంస్థలకు పన్ను రాయితీలు అందుతాయి. గరిష్ఠంగా ఎంతైనా పెట్టుబడులు పెట్టవచ్చు. అయితే బడా ప్యాసింజర్ కార్ల కంపెనీలే లక్ష్యంగా ఈ విధానం ఉండటం గమనార్హం. ఇక ఈ-వెహికిల్స్ కోసం భారత్‌లో తయారీ కేంద్రాలను ఏర్పాటుచేసే కంపెనీలకు తక్కువ కస్టమ్స్ సుంకాలతో పరిమిత స్థాయిలో కార్లను కూడా విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వెసులుబాటు ఉంటుందని ఓ అధికారిక ప్రకటన చెప్తున్నది. పేరొందిన విదేశీ ఈవీ ఉత్పాదక సంస్థలచేత ఇక్కడ ప్లాంట్లను తెరిపించి.. భారత్‌ను ఈవీల తయారీ హబ్‌గా మార్చడమే ఈ పాలసీ ముఖ్యోద్దేశమని కూడా సదరు ప్రకటన పేర్కొన్నది.

మూడేండ్లలోపు..

పెట్టుబడి ప్రతిపాదనలతో వచ్చిన కంపెనీలు మూడేండ్లలోపు దేశంలో తయారీ కేంద్రాలను పెట్టి వాహనాల ఉత్పత్తిని కూడా మొదలు పెట్టాల్సి ఉంటుంది. అలాగే అందులో వాడే విడిభాగాల్లో కనీసం 25 శాతం భారత్‌లో తయారైనవే అయ్యుండాలి. ఐదేండ్లలోగా 50 శాతం విడిభాగాలు స్థానికంగా తయారైనవే ఉండాలి. అప్పుడే 15 శాతం దిగుమతి సుంకాల వద్ద ఏటా 8,000 కార్ల దిగుమతికి ఆయా కంపెనీలకు వీలుంటుంది. ఈ కార్ల విలువ 35,000 డాలర్లు, ఆపై ఉండాలి. అయితే 800 మిలియన్ డాలర్లు, ఆపై పెట్టుబడులు పెట్టిన సంస్థలకే ఈ అవకాశం. ఈ ప్రోత్సాహకాలు కూడా తొలి ఐదేండ్లే వర్తిస్తాయి. ప్రస్తుతం పూర్తిగా విదేశాల్లోనే తయారై దేశంలోకి దిగుమతి అవుతున్న ఈవీ కార్లపై వాటి ధరలు, ఇంజిన్ పరిమాణం ఆధారంగా 60 నుంచి 100 శాతం వరకు సుంకాలు పడుతున్నాయి.

టెస్లా కోసమే..

అమెరికాకు చెందిన ఈవీల తయారీ దిగ్గజం టెస్లాను భారత్‌కు రప్పించడమే ధ్యేయంగా ఈ కొత్త పాలసీ ఉందన్న అభిప్రాయాలు ఇండస్ట్రీ వర్గాల నుంచి ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్నాయి. భారతీయ మార్కెట్‌లోకి రావాలని ఎప్పట్నుంచో ప్రయత్నిస్తున్న టెస్లా.. ఇక్కడి పన్నులతో వెనుకడుగు వేస్తున్నది. ఈ క్రమంలోనే కేంద్రంపై టెస్లా




విమర్శలు కూడా చేసింది. దీంతో ఆ సంస్థపై మోదీ సర్కారు పెద్దలు ప్రతి విమర్శలూ చేశారు. ఇటీవలి ఓ ఇంటర్వ్యూలోనూ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్.. టెస్లాకు సరిపోయేలా విధానాలను భారత్ రూపొందించబోదన్నారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని ఈవీల కంపెనీలను ఆకట్టుకునేలా తమ చట్టాలు, టారీఫ్ రూల్స్ ఉంటాయని చెప్పారు. అయినప్పటికీ టెస్లాను ఆకర్షించేందుకు కొత్త ఈవీ పాలసీతో కేంద్రం ప్రయత్నాలు చేసిందన్న వాదనలుండటం గమనార్హం.

# పేటీఎంతో ఏయే పేమెంట్ సేవలు వినియోగించుకోవచ్చంటే..?





పేటీఎం తమ యాప్ యూజర్లకు కొన్ని సూచనలు చేసింది. మొబైల్, డీటీహెచ్ రీచార్జీతోపాటు అన్ని రకాల పేమెంట్స్ సేవలను పేటీఎం యాప్ యూజర్లు యథావిధిగా కొనసాగించొచ్చునని తెలిపింది. ఈ నెల 15 తర్వాత పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఖాతా లేదా వాలెట్లలో కొత్త డిపాజిట్లు తీసుకోవద్దని ఆర్బీఐ నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ (పీపీబీఎల్)లో ఉన్న డబ్బు నిల్వలు అయిపోయే వరకూ ఆ ఖాతాలు వాడుకోవచ్చు. తమ యాప్‌లో హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఫాస్టాగ్ కొనుగోలు చేయొచ్చునని పేటీఎం తెలిపింది. ఎస్బీఐ, యాక్సిస్ బ్యాంక్, యెస్ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంకుల ఫాస్టాగ్‌లతో రీచార్జి చేసుకోవచ్చునని పేర్కొంది. ఇప్పటి వరకూ పీపీబీఎల్ ఫాస్టాగ్ ఖాతాలో బ్యాలెన్స్ పూర్తయ్యే వరకూ వాడుకోవచ్చు.సినిమాలు, మెట్రో రైలు, విమానం, రైలు, బస్సు ప్రయాణ టికెట్లు మొదలు సినిమా టికెట్లను కొనుగోలు చేయొచ్చు. మొబైల్ ఫోన్ల రీచార్జి, ఓటీటీ సబ్ స్క్రిప్షన్లు, విద్యుత్, వాటర్, గ్యాస్, ఇంటర్నెట్ తదితర యుటిలిటీ బిల్లులూ పే చేయొచ్చు. యూపీఐ లావాదేవీలకు ఒక థర్డ్ పార్టీ యాప్‌గా పేటీఎం పనిచేస్తుంది. ఈ మేరకు హెచ్డీఎఫ్సీ బ్యాంక్, యెస్ బ్యాంక్, ఎస్బీఐ, యాక్సిస్ బ్యాంకులతో భాగస్వామ్యం ద్వారా యూపీఐ లావాదేవీల నిర్వహణకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) అనుమతి ఇచ్చింది. పేటీఎం క్యూఆర్ కోడ్, సౌండ్ బాక్స్, కార్డు మెషిన్లు యథాతథంగా పని చేస్తాయని పేటీఎం తెలిపింది.

# రూ.7 లక్షల్లోపు ఎస్‌యూవీ కార్లివే... ఎక్స్‌టర్ టూ కైగర్.. ఇవీ డిటైల్స్..!




కరోనా మహమ్మారి తర్వాత ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. కుటుంబ సభ్యులంతా హాయిగా ప్రయాణించడానికి వీలుగా ఉన్న ఎస్‌యూవీ కార్లపై మోజు పెంచుకుంటున్నారు. రోజురోజుకి ఎస్‌యూవీ కార్ల విక్రయాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తక్కువ ధర అంటే రూ.7 లక్షల్లోపు ధరకు అందుబాటులో ఉన్న ఎస్‌యూవీ కార్ల గురించి తెలుసుకుందామా.. దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా ఆవిష్కరించిన ఎస్‌యూవీ ఎక్స్‌టర్ కారు ధర రూ.6.13 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. 1.2-లీటర్ల కప్పా పెట్రోల్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 83 పీఎస్ విద్యుత్, 114 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, 5-స్పీడ్ ఏఎంటీ ఆప్షన్లలో అందుబాటులో ఉన్నది. టాటా మోటార్స్ మైక్రో ఎస్‌యూవీ టాటా పంచ్ ధర రూ.6.13 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. ఈ కారు 1.2 లీటర్ల రివోట్రాన్ పెట్రోల్ ఇంజిన్ తో వస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 88 పీఎస్ విద్యుత్, 115 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్, 5-స్పీడ్ ఏఎంటీ ఆప్షన్లలో లభిస్తుంది. దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా ఆవిష్కరించిన ఎస్‌యూవీ ఎక్స్‌టర్ కారు ధర రూ.6.13 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. 1.2-లీటర్ల కప్పా పెట్రోల్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 83 పీఎస్ విద్యుత్, 114 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 5- స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, 5-స్పీడ్ ఏఎంటీ ఆప్షన్లలో అందుబాటులో ఉన్నది.

# ఎంఎస్ఎంఈలకు మరిన్ని రుణాలు



**హైదరాబాద్ :** దేశంలో ఆరో అతిపెద్ద ప్రైవేట్ రంగ ఆర్థిక సేవల సంస్థ యెస్ బ్యాంక్.. తెలంగాణ మార్కెట్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. దక్షిణాదిలో వ్యూహాత్మక వ్యాపర విస్తరణలో భాగంగా తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు, ముఖ్యంగా ఎంఎస్ఎంఈ సంస్థలకు అధికంగా రుణాలు ఇవ్వనున్నట్లు యెస్ బ్యాంక్ ఎండీ ప్రశాంత్ కుమార్ తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేయబోతున్న శాఖల్లో ఎంఎస్ఎంఈలకు రుణాలు అందించడానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయబోతున్నట్లు, ముఖ్యంగా డిజిటల్ బ్యాంకింగ్ సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నిధులు లేక సతమతమవుతున్న చిన్న, సూక్ష్మ స్థాయి సంస్థలను ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో వీరికి రుణాలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో బ్యాంక్ 25 శాఖలు నిర్వహిస్తుండగా, త్వరలో మరో నాలుగు శాఖలను ప్రారంభించాలనుకుంటున్నట్లు చెప్పారు.

# 21న వివో టీ3 5జీ ఆవిష్కరణ...ఇవీ స్పెషిఫికేషన్స్?




ఈ ఫోన్ మీడియా టెక్ డైమెన్సిటీ 7200 ఎస్వోసీ చిప్‌సెట్‌తో వస్తుందని తెలుస్తున్నది. ఎల్ఈడీ ఫ్లాష్‌తోపాటు ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ కలిగి ఉంటుందని భావిస్తున్నారు. వివో టీ3 5జీ ఫోన్ ధర రూ.20 వేల లోపు ఉంటుందని తెలుస్తున్నది. ఈ-కామర్స్ ప్లాట్ ఫామ్ ఫ్లిప్ కార్ట్ ద్వారా విక్రయాలు జరుగుతాయని సమాచారం. వివో టీ3 5జీ ఫోన్ క్రిస్టల్ ఫ్లేక్, కాస్మిక్ బ్లూ కలర్ ఆప్షన్లలో వస్తుందని సమాచారం. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.67 అంగుళాల ఫుల్ హెచ్డీ ఎమోలెడ్ స్క్రీన్ డిస్ ప్లే ఉంటుంది. 1800 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ తో వస్తుంది. 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ / 256 జీబీ స్టోరేజీ వేరియంట్లలో లభిస్తుంది. ఫోన్ ర్యామ్ వర్చువల్‌గా పెంచుకోవచ్చు. వివో టీ3 5జీ ఫోన్ 50-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్882 లెన్స్ సెన్సర్ కెమెరా, 2-మెగా పిక్సెల్ బొకెహ్ లెన్స్, ఫ్లికర్ సెన్సర్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటుంది. 44 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది.

# టెస్లాకు లైన్ క్లియర్.. ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీకీ కేంద్రం ఓకే..




దేశీయంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీని ప్రోత్సహించడానికి కేంద్రం ఎలక్ట్రిక్ వెహికల్ విధానానికి ఆమోదం తెలిపింది. ఏదైనా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీ కనీసం రూ. 4,150 కోట్ల (500 మిలియన్ డాలర్లు) పెట్టుబడులు పెడితే రాయితీలు వర్తిస్తాయి. దీంతో అమెరికా కేంద్రంగా ఎలక్ట్రిక్ కార్లను తయారు చేస్తున్న టెస్లా వంటి కంపెనీలను ఆకర్షించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈవీ పాలసీని తయారు చేసినట్లు తెలిపింది. దేశీయంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి మాన్యుఫాక్చరింగ్ యూనిట్లు ఏర్పాటు చేసిన కంపెనీలను పరిమిత సంఖ్యలో తక్కువ కస్టమ్స్ సుంకంపై దిగుమతి చేసుకునేందుకు అనుమతి ఇస్తారు. దీనివల్ల కొత్త టెక్నాలజీ భారతీయులకు అందుబాటులోకి రావడంతోపాటు మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి ఊతం ఇచ్చినట్లవుతుందని కేంద్ర వాణిజ్య శాఖ తెలిపింది. తత్ఫలితంగా పర్యావరణ పరిరక్షణకు మేలు జరుగుతుందని, ముడి చమురు దిగుమతులు తగ్గి, వాణిజ్య లోటు తగ్గుతుందని వెల్లడించింది. దీనివల్ల కొత్త టెక్నాలజీ భారతీయులకు అందుబాటులోకి రావడంతోపాటు మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి ఊతం ఇచ్చినట్లవుతుందని కేంద్ర వాణిజ్య శాఖ తెలిపింది.

# పాలమూరులో పైచేయి ఎవరిది?

**మహబూబ్‌నగర్ ఇన్‌చార్జిగా**
**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**
**ఓటర్లు 14 లక్షల**
**18వేల 672 మంది**

మహబూబ్‌నగర్ : లోక్‌సభ ఎన్నికల్లో పాలమూరు స్థానం సర్వత్రా ఆసక్తిరేపనున్నది. ఇక్కడ ఇద్దరు జాతీయ పార్టీల నాయకులు ఉండగా, మరొకరు సిట్టింగ్ ఎంపికే మళ్లీ టికెట్ ఇవ్వడం.. వీరిలో బిజెపి నుంచి ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, కాంగ్రెస్ నుంచి సిడబ్లుసి ప్రత్యేక అహ్వానితుడు, మాజీ ఎంఎల్‌ఎ, రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడు చల్లా వంశీచందర్ రెడ్డి, బిఆర్‌ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి పోటీలో ఉన్నారు. ముగ్గురికి ముగ్గురు గత 2019 ఎన్నికల్లో బరిలోకి దిగినవారే. ఈసారి కూడా ఆ ముగ్గురే పోటీలో ఉన్నారు. మహబూబ్‌నగర్ లోక్‌సభలో 14 లక్షల 18 వేల 672 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.



ముఖ్యమంత్రి సొంత జిల్లా కావడంతో ఆయనే పాలమూరు లోక్‌సభ ఎన్నికను ఇన్‌చార్జిగా తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఎన్నిక ఆయనకు సవాల్‌గా మారనుంది. మూడు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పాలమూరు పార్లమెంట్ పరిధిలోకి వచ్చే మహబూబ్‌నగర్, దేవరకద్ర, జడ్చర్ల, షాద్‌నగర్, మక్తల్, నారాయణపేట, కొడంగల్ నియోజకవర్గాల అన్నింటినీ కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలోనే సిఎంతో పాటు ఏడుగురు ఎంఎల్‌ఎలు అందరూ ఎన్నికను సవాల్‌గా తీసుకోనున్నారు. ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ వచ్చేలా చూడాలని ఎమ్మెల్యేలందరికీ సూచించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే పాలమూరుకు ఆ యన వరాల జల్లు కురిపించా రు. పాలమూరు అభివృద్ధి బాధ్యతను తానే తీసుకుంటానని ప్రకటించారు.

**జితేందర్ రెడ్డికి పదవితో**

బిజెపి నుంచి పాలమూరు లోక్‌సభకు పోటీ చేయాలనుకున్న మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి టికెట్ డికె అరుణకు దక్కడంతో తీవ్ర అసంతృప్తి చెందారు. ఈ విషయాన్ని గమనించిన సిఎం రేవంత్ రెడ్డి రాజకీయ వ్యూహానికి పదును పెట్టారు. స్వయంగా జితేందర్ రెడ్డికి ఇంటికి వెళ్లి కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో జితేందర్ రెడ్డికి ఢిల్లీల్లో ప్రభుత్వ ప్రత్యేక రాష్ట్ర అధికార ప్రతినిధిగా కేబినెట్ ర్యాంక్ పదవి ఇచ్చి పార్టీలో చేర్చుకున్నారు.
జితేందర్ రెడ్డి చేరికతో జిల్లాలో బిజెపికి పెద్ద షాక్ తగిలింది. నియోజకవ ర్గ పరిధిలో ఆయన అనుచరవర్గం, ఓటు బ్యా క్ పెద్ద ఎత్తున ఉంది. ఆయన రెండుసార్లు ఎంపిగా గెలిచిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయన కాంగ్రెస్‌లోకి రావడంతో ఆ పార్టీకి కలిసివస్తుందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఇక బిజెపిలో టికెట్ ఆశించి బంగపడిన బిసి నేత శాంతికుమార్ కూడా డికె అరుణ పట్ల అంత సానుకూలతగా లేనట్లు తెలుస్తోంది. డికె అరుణ ప్రధాని నరేంద్ర మోడీపైనే ఎక్కువ నమ్మకం పెట్టుకున్నారు. ఆయనకు దేశంలో ఉన్న జనాకర్షణ తనకు కలిసివస్తుందని విశ్వసిస్తున్నా రు.
ఇక 2109లో జరిగిన ఎన్నికల్లో బిఆర్‌ఎస్ నుంచి పోటీ చేసిన మన్నె జీవన్ రెడ్డికి 4,11,402 ఓట్లు అంటే 41.78 శాతం ఓట్లు సాధించగా, బిజెపి నుంచి పోటీ చేసిన డికె అరుణకు 3,33,573 ఓట్లు 33.88 శాతం ఓట్లు వచ్చాయి. ఇక కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన వంశీచందర్ రెడ్డికి 1,93, 631 ఓట్లు, 19.67 శాతం ఓట్లు నమోదయ్యాయి. అప్ప ట్లో బిఆర్‌ఎస్ అభ్యర్థి కంటే 77,829 ఓట్లు తక్కువతో అరుణ ఓడిపోయారు. గత ఎన్నికల్లో జితేందర్ రెడ్డి, శాంతికుమార్ బిజెపిలోనే ఉన్నారు. ఈ సారి వారిలో ఒక రు కాంగ్రెస్‌లో చేరగా, మరొకరు అసంతృప్తిగా ఉన్నారు.

సంవత్సరం గెలిచిన పార్టీ అభ్యర్థి
1952 కాంగ్రెస్ జనార్దన్ రెడ్డి
1957 కాంగ్రెస్ రామేశ్వర్‌రావు
1962 కాంగ్రెస్ ముత్యాల రావు
1967 కాంగ్రెస్ రామేశ్వర్ రావు
1971 తెలంగాణ ప్రజా సమితి రామేశ్వర్‌రావు
1977 కాంగ్రెస్ రామేశ్వర్‌రావు
1980 కాంగ్రెస్ మల్లికార్జున గౌడ్
1984 జనతా పార్టీ జైపాల్ రెడ్డి
1989 కాంగ్రెస్ మల్లికార్జున గౌడ్
1991 కాంగ్రెస్ మల్లికార్జున గౌడ్
1996 కాంగ్రెస్ మల్లికార్జున గౌడ్
1998 జనతాదళ్ జైపాల్ రెడ్డి
1999 బిజెపి ఎపి జితేందర్ రెడ్డి
2004 కాంగ్రెస్ విఠల్‌రావు
2009 టిఆర్‌ఎస్ కెసిఆర్
2014 టిఆర్‌ఎస్ ఎపి జితేందర్ రెడ్డి
2019 టిఆర్‌ఎస్ మన్నె జీవన్ రెడ్డి.

# డిపాజిట్ దక్కకున్నా పోటీకి సై...

న్యూఢిల్లీ : ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి తన నియోజకవర్గంలో మొత్తం పోలైన ఓట్లలో ఆరోవంతు ఓట్లను సాధిస్తేనే ధరావతు (డిపాజిట్ ) దక్కుతుంది. అయితే తొలి లోక్‌సభ ఎన్నికల నుంచి ఇప్పటివరకు జరిగిన ఎన్నికలను పరిశీలిస్తే దాదాపు 71 వేల మంది సెక్యూరిటీ డిపాజిట్ కోల్పోయినట్టు ఎన్నికల కమిషన్ విశ్లేషణలో వెల్లడైంది. అయితే వీటిని కాపాడుకోవడంలో జాతీయ పార్టీలు ముందున్నట్టు తెలుస్తోంది. కేంద్ర ఎన్నికల సంఘం నివేదిక ప్రకారం దేశంలో తొలి సార్వత్రిక ఎన్నికల నుంచి ఇప్పటివరకు 91,160 మంది అభ్యర్థులు పోటీ చేశారు. వారిలో 71,246 మందికి డిపాజిట్లే రాలేదు. అంటే 78 శాతం అభ్యర్థులకు ధరావతు దక్కలేదని స్పష్టమవుతోంది. 195152 లో జరిగిన మొట్టమొదటి ఎన్నికల్లో 1874 మందికి గాను 745 మంది అభ్యర్థులు డిపాజిట్ కోల్పోయారు. క్రమంగా ఈ సంఖ్య పెరుగుతూ వస్తోంది.



**11వ లోక్‌సభలో రికార్డు**

199192లో 86 శాతం మంది అభ్యర్థులు సెక్యూరిటీ డిపాజిట్లు కోల్పోయారు. 1996లో 11 వ లోక్‌సభ ఎన్నికల్లో 91 శాతం అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. మొత్తం 13,952 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, 12,688 మందికి చుక్కెదురైంది. అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు పోటీ పడిన లోక్‌సభ ఎన్నికలు కూడా ఇవే కావడం గమనార్హం. 2009 లో 85 శాతం, 2014లో 84 శాతం, అభ్యర్థులు డిపాజిట్ కోల్పోయారు.

**బీఎస్పీలో ఎక్కువ**

2019 ఎన్నికల్లో 86 శాతం మంది అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. పార్టీ వారీగా చూస్తే బీఎస్పీ అగ్రస్థానంలో నిలిచింది. 383 మంది పోటీ చేస్తే అందులో 345 మంది ధరావతు కోల్పోయారు. ఈ తర్వాతి స్థానంలో ఉన్న కాంగ్రెస్‌లో 421 అభ్యర్థులకు గాను, 148 మంది డిపాజిట్ కోల్పోవడం గమనార్హం. ధరావతు కోల్పోతామని ముందే తెలిసినా, తమ అదృష్టాన్ని పరీక్షించుకోడానికి అనేక మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి ప్రదర్శిస్తారని విశ్లేషకులు చెబుతున్నారు. మరికొందరు మాత్రం అసలైన అభ్యర్థులకు నకలుగా (ప్రాక్సీగా) వారిని బరిలో దించుతారని పేర్కొంటున్నారు. తొలి సార్వత్రిక ఎన్నికల సమయంలో సెక్యూరిటీ డిపాజిట్ కింద జనరల్ అభ్యర్థులకు రూ.500, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు రూ. 250, ఉండేది. ప్రస్తుతం అది జనరల్ అభ్యర్థులకు రూ. 25 వేలు, ఎస్సీ/ఎస్టీలకు రూ.12, 500లకు పెరిగింది. ఇలా డిపాజిట్ విలువ భారీగా పెంచినప్పటికీ అభ్యర్థుల సంఖ్యను ఇది కట్టడి చేయలేక పోతోంది.

# 2026లో బుల్లెట్ రైలు పరుగులు: కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ: దేశంలో బుల్లెట్ రైలు 2026 నాటికి పట్టాలపై పరుగులు పెడుతుందని కేంద్ర రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ఎప్పుడు అందుబాటు లోకి వస్తుందన్న ఆసక్తి నెలకొన్న నేపథ్యంలో మంత్రి తాజాగా కీలక అప్‌డేట్ ఇచ్చారు. రైజింగ్ భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన పలు కేంద్ర ప్రాజెక్టుల పురోగతిపై మాట్లాడారు. బుల్లెట్ రైలు కోసం 500 కిమీల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడానికి వివిధ దేశాలకు దాదాపు 20 సంవత్సరాలు పట్టగా, భారత్ కేవలం 810 సంవత్సరాల్లోనే దాన్ని పూర్తిచేయనుందని, అదికూడా ప్రపంచ స్థాయి సౌకర్యాలతో 2026 నాటికి ఈ రైలు పట్టాలెక్కనుందని మంత్రి వివరించారు. మొదట గుజరాత్ లోని సూరత్ నుంచి బిలిమోరా వరకు దీన్ని నడపనున్నామని, 2028 నాటికి ముంబై అహ్మదాబాద్ మార్గం పూర్తిగా అందుబాటు లోకి రానుందని వివరించారు. దేశం లోనే తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్టు నిర్మిస్తున్న అహ్మదాబాద్ ముంబై మధ్య పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ కారిడార్ పొడవు 508.17 కిమీ. ఇది అందుబాటు లోకి వస్తే కేవలం 2.58 గంటల్లో అహ్మదాబాద్ నుంచి ముంబై చేరుకోవచ్చు.



**డిసెంబర్ నాటికి చిప్**

ఈ ఏడాది డిసెంబర్ నాటికి తొలి మేడిన్ ఇండియా చిప్ తీసుకురానున్నట్టు కేంద్ర మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. వికసిత్ భారత్ కు ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం చాలా కీలకమైనదని, రానున్న ఐదేళ్లలో సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో టాప్ 5 దేశాల్లో భారత్ నిలుస్తుందన్న విశ్వాసంతో ఉన్నట్టు చెప్పారు.
అమెరికా చిప్ తయారీ కంపెనీ మైక్రాన్ టెక్నాలజీతో ఒప్పందం కుదిరిందని, ఈ ఏడాది డిసెంబర్ నాటికి మనదేశం లోని ఈ ప్లాంట్ నుంచి తొలి మేడిన్ ఇండియా చిప్ రానుందని పేర్కొన్నారు. గుజరాత్ లోని ధోలేరాలో టాటా ఎలక్ట్రానిక్స్ ప్లాంట్ 2026 డిసెంబరు నాటికి చిప్‌లను ఉత్పత్తి చేయనుందని వైష్ణవ్ వెల్లడించారు.


# దమ్ముంటే మల్కాజ్‌గిరిలో స్థానికుడిని నిలబెట్టు.. రేవంత్‌కు ఈటల రాజేందర్ సవాల్

హైదరాబాద్ : రేవంత్ రెడ్డి నీకు నిజంగా దమ్ముంటే మల్కాజిగిరి ప్రాంతం వాడినే ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టు, బయటివాడిని నిలబెడితే నీ సంగతి చెప్తా అని ఈటల రాజేందర్ హెచ్చరించారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. మల్కాజ్‌గిరితో ఈటలకు ఏం సంబంధం అని రేవంత్ అంటుండు. మరి నీకేం సంబంధం రేవంత్. ఒక ఛాలెంజ్ వేస్తున్నా.. నీకు దమ్ముంటే ఈ ప్రాంతం వాడిని మల్కాజ్‌గిరిలో పోటీ చేయించు. ఈ ప్రాంతంతో సంబంధం ఏంటని అంటున్నావు కదా.. నీకు నిజంగా దమ్ముంటే ఈ ప్రాంతం నుంచి ఒక ఎంపీ అభ్యర్థిని నిలబెట్టు. బయటి వ్యక్తిని నిలబెడితే నీ సంగతి చెప్తాం. రేవంత్‌కు దమ్ము లేదు. అభ్యర్థి కోసం వెతుకుతుండు. రూ. 200 కోట్లు ఖర్చు పెట్టేటోడు కావాలట. ఈటల రాజేందర్‌ను తట్టుకోవాలంటే రూ. 400 కోట్లు ఖర్చు పెట్టేతోడు కావాలి అని ఈటల పేర్కొన్నారు.



# యుపిఎస్‌సి సివిల్స్ పరీక్ష వాయిదా

న్యూఢిల్లీ: అఖిల భారత సర్వీసుల్లో ఉద్యోగాల భర్తీకి నిర్వహించే యుపిఎస్‌సి సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష, ఫారెస్ట్ సర్వీస్ స్క్రీనింగ్ పరీక్షలు వాయిదా పడ్డాయి. గతంలో వేర్వేరుగా ప్రకటించిన రెండు నోటిఫికేషన్ల ప్రకారం.. ప్రిలిమినరీ పరీక్ష మే 26న జరగాల్సిఉంది. అయితే, లోక్‌సభ ఎన్నికల కారణంగా ఈ పరీక్షల్ని రీషెడ్యూల్ చేస్తూ యుపిఎస్‌సి నిర్ణయం తీసుకుంది. అలాగే, ఈ రెండు పరీక్షలను జూన్ 16న ఈ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించినట్లు మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. సివిల్ సర్వీసెస్‌లో 1,056, ఫారెస్ట్ సర్వీసుల్లో 150 పోస్టుల భర్తీకి ఫిబ్రవరి 14న నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దరఖాస్తుల గడువు మార్చి 6తో ముగిసింది. యుపిఎస్‌సి మెయిన్స్ అక్టోబర్ 19న నిర్వహించనున్నారు. డిగ్రీ ఉత్తీర్ణులైన లక్షల మంది అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నారు.



# గేమ్ చేంజర్‌గా మారనున్న కాంగ్రెస్ మేనిఫెస్టో

న్యూఢిల్లీ: దేశం మార్పును కోరుకుంటోందని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సిడబ్లుసి) స్పష్టం చేసింది. ఐదు న్యాయ స్తంభాల ప్రాతిపదికన ప్రజలకు న్యాయం జరిగేలా లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ మేనిఫెస్టో దృష్టి సారిస్తుందని సిడబ్లుసి ప్రకటించింది. 2004లో ఇండియా వెలిగిపోతోంది అన్న నినాదానికి పట్టిన గతే ఇప్పుడు బిజెపి ఐదు గ్యారెంటీలకు కూడా పడుతుందని కాంగ్రెస్ అభిప్రాయపడింది. కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణాయక విభాగమైన సిడబ్లుసి మంగళవారం నాడిక్కడ మూడు గంటలకు పైగా సమావేశమై లోక్‌సభ ఎన్నికల కోసం రూపొందించే పార్టీ మేనిఫెస్టోపై చర్చించింది. యువత, మహిళలు, కార్మికులు, రైతులు, అణగారిన వర్గాల కు ఇచ్చే ఐదు న్యాయ గ్యారెంటీలను దేశంలోని ప్రతి ఇంటికి చేరవేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. వీటితోపాటు దేశవ్యాప్తంగా పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్) అమలు చేస్తామని, రాజ్యాంగపరమైన సంస్థల స్వతంత్రను కాపాడడంతోపాటు దర్యాప్తు సంస్థల దుర్వినియోగాన్ని అరికడతామన్న వాగ్దానాలను మేనిఫెస్టోలో చేరుస్తున్నట్లు వర్గాలు తెలిపాయి. ఈ ఎన్నిలలో కాంగ్రెస్ ప్రకటించే ఐదు గ్యారెంటీలు గేమ్ చేంజర్ కాబోతున్నాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ తెలిపారు. పార్టీ ఇచ్చే గ్యారెంటీలను క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లేందుకు సిడబ్లుసి రోడ్డు మ్యాప్ తయారుచేసిందని, యువజనులు, పేదలు, మహిళలు, కార్మికులు, రైతులకు సంబంధించిన అంశాలపై మేనిఫెస్టో ప్రధానంగా దృష్టి పెట్టిందని ఆయన చెప్పారు. బిజెపి ఇస్తున్న గ్యారెంటీలను బూటకపు, అసత్య వాగ్దానాలుగా ఆయన ఆయన అభివర్ణించారు. మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన గ్యారెంటీలు కచ్చితంగా అమలు జరిగేలా చూస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సమావేశంలో స్పష్టం చేశారు. మేనిఫెస్టోలో పొందుపరచడానికి ముందుగానే వాగ్దానాలపై లోతుగా చర్చ జరిగిందని, వాటి అమలు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయడం జరిగిందని ఖర్గే తెలిపారు. పార్టీ మేనిఫెస్టోకు తుది రూపం ఇచ్చి దాని విడుదల తేదీని నిర్ణయించే బాధ్యతను ఖర్గేకు సిడబ్లుసి




అప్పగించిందని సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కెసి వేణుగోపాల్, జైరాం రమేష్ తెలిపారు. లోక్‌సబ ఎన్నికల కోసం కాంగ్రెస్ పూర్తి సన్నద్ధతతో ఉందని, రానున్న రోజులలో కాంగ్రెస్ గ్యారెంటీలు దేశవ్యాప్తంగా ప్రతి ఇంటికి చేరేలా ప్రచారం ప్రారంభిస్తామని వారు తెలిపారు. భారత్ జోడో న్యాయ యాత్రను సాగిస్తున్న పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కూడా సిడబ్లుసి ముక్తకంఠంతో అభినందించింది. ఆయన తన యాత్రలో అనేక ప్రధాన సమస్యలను ప్రజల ముందు ఉంచారని పేర్కొంది. కాంగ్రెస్ పార్టీ కేవలం ఎన్నికల ప్రణాళికా పత్రాన్ని మాత్రమే విడుదల చేయడం లేదని, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ఉజ్వల భవిష్యత్తును కల్పించే న్యాయ పత్రాన్ని విడుదల చేస్తుందని జైరాం రమేష్ తెలిపారు. అంతకు ముందు సిడబ్లుసి సమావేశంలో ఖర్గే ప్రసంగిస్తూ పార్టీ మేనిఫెస్టోను ప్రతి ఇంటికి చేరువ చేసే బాధ్యతను పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశం మార్పును కోరుకుంటోందని, ప్రస్తుత ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటీలకు 2004లో ఇండియా షైనింగ్‌కు పట్టిన గతే పడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కారనంగానే 1926 నుంచి కాంగ్రెస్ మేనిఫెస్టోను విశ్వాసం, అంకితభావంతో కూడిన పత్రంగా పరిగణిస్తున్నారని ఆయన చెప్పారు. సమావేశానికి పార్టీ మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కూడా హాజరయ్యారు.

# మే 8 నుంచి టీఎస్ ఎప్‌సెట్? మారనున్న షెడ్యూల్

హైదరాబాద్: ఇంజినీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ ఎప్‌సెట్ (ఎంసెట్) పరీక్షలను ఒక రోజు ముందుకు జరిపే అవకాశాలున్నాయి. ఈ పరీక్షలను మే 8 నుంచి నిర్వహించాలని జేఎన్టీయూ భావిస్తున్నట్లు అధికారిక వర్గాల ద్వారా తెలుస్తోంది. మే 9 నుంచి 12 వరకు టీఎస్ ఎప్‌సెట్ పరీక్షలు నిర్వహించాలని గతంలో షెడ్యూల్ వెలువరించారు. అయితే.. మే 13న లోక్‌సభ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. దీంతో పరీక్షలపై దాని ప్రభావం పడుతోంది. కాగా, మే 8న టీఎస్‌పీఎస్సీ ఓ పరీక్షను నిర్వహించనుంది. ఈ ఎగ్జామ్‌పై టీఎస్‌పీఎస్సీని సంప్రదించగా, ఇది ఆఫ్‌లైన్ ఎగ్జామ్ అని వివరించారు. దీంతో ఎప్‌సెట్‌కు ఈ అడ్డంకి తొలగిపోనుంది. మే 8న స్టాఫ్ సెలెక్షన్ కమిటీ పరీక్ష జరగనుంది. దీనికి పరిమిత సంఖ్యలోనే అభ్యర్థులు హాజరుకానున్నారు. దీంతో ఎప్‌సెట్‌ని ఒక రోజు ముందుకు జరపాలని అధికారులు నిర్ణయించినట్టు తెలుస్తోంది. త్వరలోనే ఈ పరీక్ష తేదీలపై తుది ప్రకటన చేస్తామని ఓ ఉన్నతాధికారి తెలిపారు. ఇదిలా ఉంటే సోమవారం వరకు ఎప్‌సెట్‌కు మొత్తం 1,49,183 దరఖాస్తులు అందగా, అందులో ఇంజినీరింగ్ దరఖాస్తులు 1,03,586, అగ్రికల్చర్, ఫార్మసీకి 45,466 వచ్చాయి. రెండింటికి దరఖాస్తు చేసిన వారు 131 మంది విద్యార్థులున్నారు. మరోవైపు టీఎస్ ఐసెట్ పరీక్ష జూన్ 4, 5వ తేదీల్లో నిర్వహించనున్నట్లు ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేశారు. జూన్ 4న లోక్ సభ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. దీంతో ఐసెట్ పరీక్ష కూడా వాయిదా పడే అవకాశం ఉంది. ఈ పరీక్షను జూన్ 3న నిర్వహించాలా? ఆతర్వాత నిర్వహించాలా? అనేదానిపై ఈరోజు అధికారులు సమావేశమై చర్చించి ఆ తర్వాత ప్రకటించనున్నారు.



# తెలంగాణలో మరో 8 లోక్ సభ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారు

వివిధ రాష్ట్రాల్లో పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేసేందుకు కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సుమారు మూడు గంటల పాటు సమావేశమైంది. ఈ సమావేశంలో భాగంగా తెలంగాణలో మరో ఎనిమిది లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ ఎన్నికల కమిటీ ఖరారు చేసింది. ఇప్పటికే నలుగురు అభ్యర్థులను ఖరారు చేయగా, నేటి సమావేశంలో మరో ఎనిమిది మంది అభ్యర్థులను ఖరారు చేశారు. దీంతో మొత్తం 12 మంది అభ్యర్థులను ఖరారు చేయగా మరో ఐదు స్థానాలు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. పెండింగ్ సీట్లలో స్థానాల అభ్యర్థుల ఖరారుపై ఈ నెల 21న మరోసారి సమావేశం కానున్నారు. ఈరోజు 8 రాష్ట్రాలకు 50 మంది అభ్యర్థులను ఖరారు చేశారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com